శ్రీ

మంగళాచరణము

శ్రీజగన్నాయకుండు రక్షించుఁగాత!
స్వేష్టదేవతాసాహ్యము హెచ్చుఁగాత!
శ్రీవిజయినీప్రభుత్వముల్ చెలఁగుఁగాత!
నందనాబ్దముకబ్బుదే నందుకతన
సౌఖ్యములఁదేలెదరుగాత సకలజనులు!
వత్యమద్వైతబ్రహ్మణ్య వరసుతయగు
శ్రీమహాలక్ష్మమాంబికా ప్రీతుఁడయిన
వావిలాలాన్వయాప్పయ పండితేంద్రు
పుత్రుఁడుద్వితీయుఁడనుభూత పూర్వసాధు
రుక్మిణీసోమిదేవ్యను రుద్ధగుణుఁడు
భవ్యనైష్ఠికశ్రీయడవల్లివంశ్య
వేంకటేశ్వరకామేశ్వరాంకసోమ
యాజిజామాతసత్యవాక్యప్రియుండు
పూర్ణపదమహాలక్ష్మీసు పూజ్యమానుఁ
డగుచునీగ్రంథకర్త విద్యావినీతి
సంపదలుగల్గినిజబంధు సంయుతముగ
వంశవిఖ్యాతియుడివోని వర్తనముల
వెలయుచుండసజ్జనులు దీవింత్రుగాత!

కృతిప్రశంస.

కాళిదాససరస్వతి మేలిమిగనఁ
గోలగిరిమల్లినాథునిఁ బోలఁగలమె ?
ఐనఁదత్సూరిదత్తమూ ర్ధానసాహ
సించితత్కృతులందెల్ల శ్రేష్ఠమనుచుఁ
బొగడికలుగనురఘువంశ పుస్తకమును
దివిరితినిదెనిఁగింపఁగాఁ దేఁటగీతి.
ఇదివెలువడుడుఁదక్కిన మొదటికవుల
కృతులుఇటువలెనే తెలిఁ గించితొంటి
కవులయూహలధోరణిం జవులువుట్టఁ
జేయఁగోరుటనా కెంతొ చేతఁగాని
పనియనియెఱింగిమద్గురు పండితులకు
జోఁతలొనరించి యొకచేయి చూతునంటి.

కృతిపతిపదవి.

నాయకుఁడులేనివిషయంబు నాశమొందు
భాతిఁగృతిపతిలేని ప్రబంధమునకు
నోరుగలవారిమోఁచేతి నీరుద్రావి
యీడిగిలబడిబ్రదుకుట యెట్లుతప్పు ?

ఇంతయెఱుఁగఁడెబుక్క మహీపతికిని
విప్రసమ్మతిశ్రీయజు ర్వేదభాష్య
మునిడఁదలఁచెవిద్యారణ్య మునివరుండు ?
అరయసంస్కృతమందురా కాగమప్ర
భృతులుప్రభునామధేయ చిహ్నితములయ్యె.
తెలుఁగులోఁగృతియీఁకున్న వెలివఱుతురు.
తారొసంగిరిమునుకవి త్రయమువారు,
మొదటిదారినెద్రొక్కిరి పిదపవారు.
రాజరాజనరేంద్రుని ప్రాపకమున
బ్రదికినన్నయభట్టు తత్ప్రతిభనిలిపె.
మనుమరాజులసత్కీర్తి మనిపికడల
సోమమొనరించెఁదిక్కన సోమయాజి.
నరకృతిప్రియుఁడెఱ్ఱన కరుణఁగాదె
రెడ్డిరాజులుపేర్కొని రిభువిమీఁద ?
రెడ్లకునువారిమంత్రి వరేణ్యులకును
సరిగఁగురిపించెశ్రీనాథుఁ డురుయశస్సు.
నమ్మిమువ్వురుహరిహర నాథుపేర
నంకితముచేసివ్రాసిరి యధికభక్తి.
మనుజకృతియీఁకశ్రీరాము లనుభజించె
“సహజపాండిత్య”ఁడొకఁడుశ్లాఘ్యభణితి.
గారవించెనుబత్తిమె నారసింహు
వెంకటేశచరిత్రలోఁ వెంగమాంబ.

మ్రొక్కి రచియించెఁగుమ్మర మొల్లిగూడ.
శతకములయందు దేవతాకృతులుకలవె ?
విష్ణుచిత్తీయకారుఁడు వినతిఁదెలచె
నతులనియతని శ్రీకాకుళాంధ్రదేవు.
కృతియొసంగెనుమారన ప్రియగురుండు
తండ్రియగుతిక్కయజ్వకుఁ దీంద్రమెఱయ.
దేవిరించియుఁదిరుమల దేవరాయు
రామభూషణమూర్తిశ్రీ రాముఁగొలిచె.
మనరెకృతిగొనిసాహిణి మారముఖులు ?
కృష్ణరాయలువెలయఁడె కృతిముఖాన
నిందుదయనండఁబెద్దనా ద్యుండునిల్వ ?
పెక్కుఱునృసింహభూపులు పేర్వడసిరి
పూనికైకొనిముఖ్యసం తానలబ్ధి.
ప్రభులకును దేవతలకుఁ బ్రబంధములను
మంచికై యొసఁగిరిసూచి మంచివారు.
ప్రథితులైరల్లియయ్యల రాజువారు.
ప్రముఖులైరిల్లెయూరిక రణముగార్లు.
తురకదొరలకుఁగృతులిచ్చి పరువుగనిరి
తెలఁగనార్యుఁడులోనుగాఁ దెలుఁగుకవులు;
కానిచోమాయదెయమీరు .ఖాను పేరు ?
కోరెరఘునాథుకృపచేమ కూరసుకవి.
ద్వర్థికావ్యములోవిభు త్వాఢ్యులైరి

యాకుపీటినృపుల్ విరూపాక్షుమహీను.
రాజలింగేశ్వరస్వామి రమణమీఱ
వసుచరిత్రవ్యాఖ్యానంబు వడసెఁగృతిగ.
కృతులకొప్పిరి శ్రీశిష్టు కృష్ణమూర్తి
లక్ష్మణకవులుగౌరన సూక్ష్మబుద్ధి
కందుకూరివడ్డాది నిగమసుసుర్ల
పాలెపుత్రిపురానపన్నాలపూండ్ల
వారణాసిచిలంబుదుర్భనిడమర్తి
పంద్రిసత్యవోల్ కల్లూరిబయపునేడి
జగతిశైలనాదెళ్లగుండుగురుజాడ
నూడభూపికొకొండ వంశప్రగేయు
లోగిరాలజగన్నాథ నాగయాది
బుధులునరదేవతాంకితములుగఁజేసి.
రుక్మవతిపెండ్లిసోమప్ప మ్రొకిఁవ్రాసె.
కృతులలోలబ్ధిలేకని కృతమతులయి
చంద్రరేఖావిలాపాద్య సత్ప్రబంధ
ములఁగవులువ్రాయరేకృతిముఖముగానె?
హర్షుపేరిడ్డధావకు నందమునను
హెచ్చులబ్ధికిఁగర్తృత యిచ్చివైచి
పుష్పగిరికవికంకంటి పురుషమణికి
ధన్యుఁడైమించెనుదశావ తారవినుతి:
అందఱెఱుఁగసరస్వతి యమ్మఁబడియె.

శ్రీమహామహోపాధ్యాయచిహ్నితపర
వస్తురంగార్యగురులుఁదత్ప్రథితశిష్య
మాళిమృత్యుంజయావనీపాలవరులుఁ
గృతులొసంగరె దేవతావితతికిపుడు ?
వత్స్యమన్వయజాతుఁడు వాసుదేవ
పదమహితుఁడగుశ్రీపర బ్రహ్మశాస్త్రి
యస్మదీయమాతులుఁడు మహాతపస్వి
చాలఁగలసత్కృతులు పరాశక్తికిచ్చి
వంశ్యపండితులకు సమర్పణముచేసి
తుదకునాంగ్లేయవిభుల సంతోషపఱుప
వలసి "వ్యవహారదర్పణ" వ్యాజమునను
రాజధానీప్రభుస్థాన రాజమందు
డాలుకొనుజానుషైరియరు టామసుదొర
గారిపేరటఁగృతియిచ్చి ఘనతవడసె.
ప్రభువులేజాతివారైనఁ బ్రకృతిగుణులు
వినుతిభాజనులగుదురు విబుధులకును:
నాదుపెత్తల్లియాయాంబ నవ్యఫణితి
"వెలఁదికార్మారిపురములో వెలసినట్టి
"బాలమమ్మేలుమద్వైత బ్రహ్మదేవి"
యనుచుజగదీశపైఁగృతు లనిశమొసఁగె.
కువలయానందమును దెనుఁగునను గూర్చి
మమాగారికిఁగృతియిచ్చె రామలింగ

ధీవరుఁడు మొన్న మా మేన బావమఱుఁది.
రూపకములెల్లఁ బలికిఁగూడి రూఢికెక్క.

అధునికులును బ్రాచీను లందఱట్లు
కృతులనలరింపసత్ప్రతి హితలఁజేసి
యార్యదర్శితమార్గయి యాసగల్గు
నాకుమార్గము పెడదారి జోఁకయిడునె?

వెనుకవాసిరెడ్డికులోత్థ వేంకటాద్రి
పార్థివుఁడుపాచితముగ సువర్ణనాభ
రజతపాత్రములందు సద్ద్విజవరులకు
భోజనము పెట్టఁదలఁచి నప్పుడుశరించి
భూమివృత్తులుగోల్పోయి పూర్ణనిష్ఠఁ
బెండ్లమును దాను నా నేల విడిచిపిదప
వైశ్వదేవంబుచేసిన బ్రహ్మవేత్త
యైనయా వేంకటశివావధానివంశ
మందుజనియించి సచ్ఛ్రోత్రి యవిధిఁగాంచి
లౌకికప్రభువిద్యఁ బిల్లలకుఁజేర్చి
భూపసన్స్థానమునఁ బ్రతాపమెచ్చి
యాశ్రితులనరసినయ సహాయబుద్ధి
శాలిమాతండ్రియప్పయ్య శాస్త్రిపేర,
నంతరులగెలిచిమహోపాసకులగు
నారసింహసుధీమణి గారిపేరఁ
గృతులుగూరిచిముద్రించి యతులశక్తి

యయినజగదీశ్వరునకొకఁ డంకితమ్ము
చేసియున్నాఁడ; నిపుడిదిజీవనప్ర
దాతకనుమతినర్పించి తగినకొలఁది
మేలువడయంగఁగోరితి. మిత్రభావ
మునను సమయాననాచోట ననుఁగుఁదనము
చూపిమానసతాపము మాపినన్ను
నిలువఁబెట్టినకూరిమి నేయుఁడతను
నన్నుసంతాపపెట్టని జ్ఞాతులకును
వేఱొకమంచికృతిదాఁచి పెట్టినాఁడ.
శ్వేతముఖులందుఁగృతియిచ్చు వేడ్కలేదె?
కృతిసమర్పించుటలవాటు క్రొత్తముగను.

ఆంగిలోవిద్యగఱపిరి యతివినయము
నేర్పిట్యానరుకెండాలు పార్సుదొరలు
పలువురెఱిఁగిననోబిలు పాఠశాల
యందుమచిలీపురంబున యందుముందు.
స్లేటనార్డనుథార్న్టిటన్ కెయినుదొరలు
నప్పుడప్పుడుచదువును జెప్పినారు;
గానవారినిమఱువ జన్మాననేను
వారిమతబోధనా మదిఁబట్టకున్న.
ఉదరపూర్తికుపాధ్యాయ పదముదొరకెఁ
గరుణఁగ్లాడుదొరయును మేటాక్ఫునరయ.
మేగ్డొనాల్డుదొరకును నామీఁదదైవ

వశమునసపారదయపుట్టి ప్రభవడసితి.
ఈశ్వరానుగ్రహమున బీ. యే. పరీక్ష
లోనబిల్డరుబెక్కు సాయానఁదేలి
కడిమినిగడానిపదకము గడనసేసి
గ్రిగ్గుదొరవారియండను లగ్గుగంటిఁ
గర్మవశతనుమధ్యమ గతులెపట్టి.
అక్కటికమునమేటాక్కఫు చక్కనిదొర
కీడువోకార్చిరక్షింపనాఁడు మొదలు
కూడుసీరలమనువాచి కుందఁబోక
కాలమునునెట్టుచున్నాఁడఁ గఠినదశలు
పట్టినను బీఁటపెట్టక పరుగువాఱ.
నడుమ డేవిడుడంకను నన్నుబహువి
ధములనుబహూకరించి సద్దయనుగొల్పె.
కార్మికేల్ దొరపరువిచ్చి ఘనతనిలిపె.
మేలువడసెదడాక్టరు మిల్లరుదయ.
విల్సనాపర్టునెలియట్టువిలువలేని
జాలిఁజూపుమరుకరుణా శాలులనఁగ.
బాసువేల్ జాన్సను మెకెంజిపవరుగ్రహము
బ్రాంటుకెల్సొలుహార్స్ఫయస్ ప్రభృతివిభుల
కనికరంబూఁతగానిల్వఁ గల్గుటయ్యె
మిల్లగుమొబర్లిహెమ్మెట్టుమేలుగురియ.
(ఏకవచనంబునంగవి హెచ్చరించు
టెంతొయాచారమనిక్షమి యుంపగలరు)

ఇందఱువళక్షుముఖులు నాయందుఁగరుణ
గొలుపనందొకరికిఁగృతిసలుపుటరుదె ?

కృతిసమర్పణము.

ఖ్రిష్టమతబోద్ధృసూరి! విశిష్టభూతి!
సకలవిద్యాధికారి! ప్రశస్తసూరి!
ఆశ్రితావనశక్తి! రాజాదృతోక్తి!
లగ్గుపుడుకంగలారు శ్రీగ్రిగ్గుగారు!



సఖ్యాద్యగ్రిమతిగ్మభాను నిభతేజా దేశ్వరత్వా
వహ। ప్రఖ్యాయెగ్గనికృత్తమయ్యె నినుజేరఁగ సుప్రప
న్నాత్మకా। ముఖ్యంబేదొకొ వస్తువద్ది నిరతంబుఁగ
వాక్తతిన్నొల్లువే। వేఖ్యాతాసఫలప్రదానములఁ శ్రీవి
స్మాద్రిచికాపాడవే॥

శ్రీజగత్ప్రభ్వీకరుణా విశేషమునను
సర్వతోముఖవిద్యాప్రసరణకరణ

పత్రుండగు క్రీస్తుదొరకుఁ గృతజ్ఞ బుద్ధి
వినయమున దీనిఁ గృతి యీయ వేడుకొందు,
ఘనత సుఖము వడయుఁ గాత మాకృతిపతి!
అన్నికడల సౌఖ్య మలముగాత
మనుచుఁ బండితులకు వినతి చేసెడు చెలి
వావిలాల వాసుదేవశాస్త్రి.

శ్రీరస్తు.

రఘువంశము.

ప్రథమసర్గము.

శ్రీనిమదిఁగోరిచెప్పెదఁ జేర్చివినుఁడి!
శబ్దమర్థంబుఁబాయని చందమునఁ బ
రస్పరైక్యప్రవృత్తిమైఁ గ్రాలుజగము
తల్లిదండ్రులు శబ్దార్థముల్లసిల్లఁ

౨. బార్వతీపరమేశ్వరుల్ ప్రాపొసంగి
మనుపవారికిభక్తి నమస్కరింతు.
సూర్యవంశమ దెక్కడ? సూక్ష్మవిషయ
మైననామతియెక్కడ? హస్తిమశక

3. తారతమ్యంబు చూపట్టు; దానికేమి
తెప్పతోనబ్ధిదాఁట యత్నించువాఁడ.
మందబుద్ధిని దనచేతికందరాని
మ్రానిపండ్లకుఁ జేసాఁచుగూనివాని

౪. తీరునంగవియశముఁ బ్రార్థింపఁబోవు
నన్నుఁగనుఁగొని యెల్లరునవ్వకుంద్రె!
వట్టిభయమేలనేఁదెచ్చిపెట్టికొందు?
భవ్యవాల్మీకి ముఖ్యవిద్వద్విరచిత

౫. మార్గమునుబట్టిచొచ్చెద, మాటలేల
రంధ్రములుగల మణులదారంబుమాడ్కి.
అట్టె? యాజన్మశుద్ధులైనట్టివారు;
పట్టినదితుదముట్టించునట్టివారు;

౬. మించియావార్ధిధరణిఁబాలించువారు;
వేల్పుపురిదాఁకఁ దేరునడ్పించువారు;
విధివిధానముచొప్పున వేల్చువారు;
యాచకులను యథేచ్ఛఁగాపాడువారు;

౭. నేరముకొలంది దండనల్ నెఱపువారు;
కార్యములపట్లజాగరూకతగలారు;
ధనముత్యాగంబుకొఱకుఁ గూర్చినధనికులు;
కల్లలేమైనదూరునో చెల్లయించుఁ

౮. బోలుమితభాషులౌమతి శాలివరులు;
కీర్తికైసర్వదిగ్విజిగీషనొంది
ముఖ్యమైనపితౄణ విముక్తికొఱకుఁ
గానుగార్హస్థ్య మీకొన్న కర్మవిదులు;

౯. శైశవంబున విద్యాప్రవేశమంది
యౌవనంబున భోగవిహారమొంది
యత్తముదిమి ఋషీశ్వరవృత్తిఁబూని
తుదకుఁబరమాత్మ యోగానవదిలిమేను

౧౦. సలిపిచతురాశ్రమవిధాన సరణినిష్ఠ
వైభవంబులఁదూఁగినవారు తొల్లి

రఘు మహావంశభూషణ రాజమణులు.
వారిసుమహాన్వవాయ విస్తారమెల్లఁ

౧౧. దద్గుణస్ఫూర్తి విన్నతత్క్షణమునుండి
శక్తికొలఁదినివర్ణింపఁ జపలబుద్ధి
వొడమెఁద్రిప్పఁగరాక ; కావునను వ్రాయఁ
దొడఁగితినిబ్రజ్ఞనాచోటఁ దోడెమయ్యు

౧౨. మలినపథమూర్తిబంగారు కలితిఁదీఱ్చు
కరణి నోసదసద్వివేక మతులార !
వినఁగఁదగుదురు మీరిదివీనులిచ్చి.
వేదములకెల్లఁ బ్రణవంబువిధముగాను

౧౩. రాజచంద్రులలో నాద్యుఁడైజగాన
మాననీయమనీషాభి మానియగుచు
మనువుగాంచెవైవస్వత మనువునాఁగ.
సంతతశ్లాఘ్యమునుశుద్ధి మంతమైన

౧౪. యామహారాజునన్వయ మందుఁబుట్టె
శుద్ధిమత్తరుఁడని సుప్రసిద్ధిగాంచి
స్తవ్యచారిత్రుఁడు దిలీపచక్రవర్తి.
వానివక్షస్సువెడఁదయై కానవచ్చె ;

౧౫. మూఁపులాతనివాఁబోతు మూఁపురములు ;
పొడవులో సాలవృక్షంబు వడవువాఁడు ;
క్షత్రియునికినిదగ్గట్టి కాయయష్టి
క్షాత్రధర్మావతారమై గ్రాలునతఁడు.

౧౬. అతఁడు తేజోబలంబుల నందరాక
జగతిసరిలేక నెమ్మేనిసౌష్ఠవముల
మేరుపర్వతరీతి భూమీతలంబు
"నాక్రమించెను సర్వత్రయంగసాఁచి."

౧౭. వానియాకారమెంతో విజ్ఞానమంత;
విజ్ఞతయదెంతో శాస్త్రప్రవేశమంత;
యాగమాభ్యాస తుల్యశౌర్యప్రతీతి.
కార్యములయట్లె ఫలసిద్ధిఘనతరంబు.

౧౮. జలధిమకరాదివృతమయ్యు సకలరత్న
గర్భమైనకతంబున గర్హ్యమెపుడు
గాకయభిగమ్యమైనట్లు గానతండు
గణ్యతేజః ప్రభావ దాక్షిణ్యముఖ్య

౧౯. దివ్యగుణములు గల్గియధృష్యుఁడగుచు
కాకయభిగమ్యుఁడును నగునేకరీతి.
నేరుపరిత్రోలు నరదంబు నేమిగతులు
జాటఁదప్పనిలాగునఁ బ్రజలుమనువు

౨౦. కాలమందున్న యాచారకాండమందు
వీసమయినను దొలఁగక వెలుఁగుచుండ్రి.
వృష్టిక్రమ్మఱదయచేయ వేగుణముల
రవిజలాకర్షణము సేయురాజసమున

౨౧. నాదిలీపమహారాజు నాత్మదేశ
జనులపైఁబన్నుగట్టెఁ, దత్సౌఖ్యమరసి.

అతనిపయిసాధనము చతురంగబలమె ;
కానిమూలబలంబులు కాంచ రెండు—
౨౨. శాస్త్రములనడ్డులేని ప్రశస్తధిషణ,
ధనువునందప్రమేయ విద్యాచతురిమ ;
ధనువులోననతండు పెట్టినదిపేరు.
గుప్తమంత్రరూపేంగిత గూఢకలన
౨౩. ములసొబగుమీఱు నృపకార్యములవిపూర్వ
పుణ్యమునుబోలిఫలముచేఁ బొందబడెడు.
వెఱపులేకయ్యునెమ్మేని కొఱఁతలుడిపి
చీకుచింతలులేకయ్యుఁ జేసిధర్మ
౨౪. మర్థమార్జించికాంక్ష లేకయ్యుదాన
సుఖమనుభవించె నాసక్తిఁజూపకున్న.
మనసువడియును దెలియంగమానమూన
నేర్చియునుమారుసేయంగ నోర్చియుండ
౨౫. దానమీఁగల్గితన్నుతి దాల్పకుండఁ
దద్గుణంబులు తమవిరుద్ధగుణములను
గలిసియన్యోన్యసహచర బలముకతన
సానఁబట్టినవన్నియుం గానవచ్చె.
౨౬. ఇంద్రియమ్ములయమ్ముల నెగురునొంచి
వేదవేదాంతవిద్యల వెరవులరసి
సర్వదాధర్మమునబుద్ధి చక్కనిలిపి
రాజిలుదిలీప సన్మహారాజునకును

౨౭. వృద్ధుగాకుండినన్ వమో విషయమందుఁ
బెత్తనంబబ్బె సుగుణసంపత్తిలోన.
బాగులోగులు నేరిపిభయముదీర్చి
పెట్టువోతలకు నడుముగట్టినట్టి

౨౮. యతఁడెప్రజలకునిజముగాఁ బెతరుఁడాయెఁ;
గన్నవారు కేవలమును గన్నవారె.
దండనవిధించిపేరికై దండ్యులకును
సంతుకై పెండ్లి యాడినాసరసవరుని

౨౯. యర్థకామంబులెపుడు ధర్మార్థమగును.
పన్నుగదిలీపనృపమణి పన్నుగాంచి
యజ్ఞములగుండ స్వర్లోకమాదరించె:
మఘవుఁడును వృష్టిరూపాననుహిభరించె:

౩౦. వెలసెనిట్లిర్వురకును శ్రీవినిమయంబు.
అతనిరాజ్యంబునందు దొంగతనమనఁగ
వినిగ్రహించిరెకాకెప్డు కనిమెఱుఁగరు;
చనునెసామంతులనువాని సాటి తేఁగ?

౩౧. రోగిచేదౌషధముమ్రింగు లాగుశిష్ట
జనులద్వేష్యులనైనను గనికరించి
పురుగుముట్టిన వ్రేలైనఁ దరగుకరణి
దుష్టుఁబ్రియువీడు టాతనితోడిపాడె.

౩౨. వానిగుణములు పరసౌఖ్యవాంఛితములు,
భూతపంచకమరివోయఁ బోలుబ్రహ్మ.

కట్టిపెట్టని చెల్లెలికట్టకోట
కడలిగమిడానిఁ జుట్టినకందకంబు

౩౩. గానతఁడనన్య శాసనమైనయుర్వి
నిత్యకీర్తినిబాలించె సత్యరతిని.
మగధవంశజదాక్షిణ్య మహిమవతియు
నౌసుదక్షిణనతఁడు పెండ్లాడినాఁడు.

౩౪. దక్షిణాధ్వరతుల్యు లాదంపతులును.
తక్కినంతఃపురస్త్రీలు పెక్కురున్న
నాసుదక్షిణయబ్బ రాజ్యరమగలుగ
నాతఁడుకళత్రవంతుఁడైనట్టులెంచెఁ

౩౫. దగినపెండ్లము దొరకెను దనకటంచు
నాత్మసంతోషమందియయ్యవనిభర్త.
పడయఁగానామెయందును గొడుకునొకనిఁ
గోరుచుండంగఁగడచెను గొన్నినాళ్లు.

౩౬. తానుసంతతికై యనుష్ఠానములను
జేయఁదలపెట్టి యాతండుచేతిరాజ్య
భారమెల్లను దనమంత్రి వరులమీఁదఁ
బెట్టిభార్యాసమేతుఁడై వేల్పుపెద్దఁ

౩౭. దద్దయర్చించిశుద్ధులై తమకులగురు
లౌవసిష్ఠులయాశ్రమమరసిచనిరె.
కొడుకువాఁపిరి దీక్షంగగురులకడకు
మధురగంభీరనాదంబు మహినిగప్ప

౩౮. జంపతులఁగొని చనన్లస్యందనంబు
విద్యుదైరావతములుపై వెలయనడుచు
ప్రావృడంబుదమనఁగఁ జూపఱకుఁదోఁచె.
వెఱచియాశ్రమబాధకు వీరుమితపు

౩౯. రస్సురులయియె యేగినం బ్రతిభకతన
సేనతోవచ్చినట్టులే కానఁబడెరి.
మార్గమధ్యంబునందు రాఙ్మహిషులకును
గలిగెమిక్కిలిగాను సౌఖ్యప్రపత్తి.

౪౦. సర్జనిర్యాసపరిమళాస్పద తనువులు
పుష్పసురభులాకంపిత భూరుహములు
మందమారుతములు వారివిందుఁగొలిపె.
నేమిగర్జోన్ముఖంబులై నెమలులులియ

౪౧. ద్వివిధషడ్జస్వరము పురివిచ్చివించు
నాఁడుమగజింకలరదంబు నట్టెదరియ
వానికన్నులఁదమవాని వన్నెనెన్ని
రాణివాసముతోఁగూడి రాజుగడచె.

౪౨. బెగ్గురుపులుగులాకాశవీథియందుఁ
దెగనిమాలగఁబోఁగను మొగమునెత్తి
రాజ్ఞిరాజునస్తంభ తోరణమునకును
వింతపడుచును వెళ్లిరి విపినవీథి.

౪౩. గాలియనుకూలమై వెన్ను కడనెవీవ
గుఱ్ఱములముందు వెనుకల గొరిజలెగుచు

Sree Krishna Deva Rayala Andhra Bhasha Nilayam

పాంసువులుముంగురులపయిఁ బడకయుండఁ
గార్యసిద్ధియానను కొంచుఁ గడిచిరపుడు.

౪౪. తమ్మికొలఁకులచల్లని తెమ్మెరలును
బూలతావులునిట్టూర్పు మేలమాడ
నాత్మదత్తాగ్రహారయజ్వాగ్రగణ్య
శోభనాశీస్సులందుచుఁ జోద్యపడుచు,

౪౫. రేయిగాచినవెన్ననేహాయిగాను
గొంచువచ్చినముదుసలి గొల్లవాండ్రఁ
గానఁగాన్పించునట్టి వృక్షముల పేళ్ల
నారయుచునన్నిటిని బేరు పేరువరుసఁ.

౪౬. గాంతమౌ మేని తొడవులుగాంతిగ్రమ్మ
మంచువిరిసినమీఁదట మించుగులుకు
చిత్రసోముండుననఁదగి చిత్రభంగి
వారువోవంగఁబొడఁగన్న వారికట్టి

౪౭. సోబగుజగదద్భుతంబయి చూడనయ్యె.
బుధసముండైనయారాజు పోవునట్టి
త్రోవవింతలు వెలఁదికిఁ దొడరిచెపుచు
నెంతదూరముగడచెనో యెఱుఁగఁడయ్యె.

/౪౮. చీమదూరంగనెడమీని చిట్టడవులుఁ
గాకిదూరంగజంకెడు కారడవులు
దాఁటియారాచసింగము నాటిమాపు
నొచ్చినట్టిరథ్యంబుల నొగలనూడ్చె

౪౯. వేడ్కమైఁజేరినాఁడు దేవేరితోడఁ
గులగురుండౌవసిష్ఠు నిలలితవాటి
కన్యమర్లభమైన సద్యశసుకతన.
లాఁతివనములనుండి ఫలంబులును స

౫౦. మిథులుదర్భలుగొనివచ్చు మేటిఋషుల
నెదురుకొనియెడుఁ ద్రేతాగ్నులెవరెఱుఁగక.
అమలినంబైన తద్వసిష్ఠాశ్రమమునఁ
దేఱనివ్వరిధాన్యంబు తినఁగమఱగి

౫౧. పర్ణశాలలముఖమంటపమువదలక
మూఁగుఁబెంపుడు జింకలుమునులు సతులు
ప్రేమతోఁగని పెంచెడు బిడ్డలవలె.
నెమ్మిమైఁదోఁటచెట్లకు నీరుచల్లు

౫౨. మునులకన్నెలుపాదులఁ బులుఁగులట్టె
క్రోలవిశ్వాసపడుటకై కుఱుచచెట్లు
విడచిపెట్టెద రవశ్యాని విడిదిలోన.
ఎండవాలిన నివ్వరియెల్లఁజేర్చి

౫౩. కుప్పవైచినముంగిళ్లఁ గూరుచుండి
నెమరువెట్టెడు మృగములునిత్యమచట.
ఆహుతులవాసనలుగ్రమ్మ నాకసంబు
నంచుగాలికిఁగదులుచు నందమిచ్చు

౫౪. పొగలుమూడగ్నులవి యటనగపడియెడు
డాయఁగలవారిఁబుణ్యులఁజేయఁగలిగి.

ఇట్టిఋష్యాశ్రమముచేరనేగి రాజు
తేరివారువముల సేదదీర్చివిశ్ర

౫౫. మింపసూతునికింజెప్పి మెలఁకువొప్ప
దింపిదేవేరిఁదాగూడ దిగ్గిరథము
కొంతచన; నిర్జితేంద్రియుల్ గుంపుగూడి
సభ్యులగునట్టిమునులు సౌజన్యధన్య

౫౬. నయవిశారదచాత్రుపజ్ఞానకలిత
రక్షకునిఁబూజసేసి రాప్రభువరేణ్య.
అపుడుసాయంతనపు విధులయినపిదప
వహ్నిమూర్తినిఁబూజించు స్వాహకరణిఁ

౫౭. దానరుంధతిపూజావిధానములను
జేయఁగైకొనుచున్న వసిష్ఠమునులఁ
గాంచిసంతోషపడుచు భూకాంతుఁడింతి
తోడసాష్టాంగమెఱఁగి సత్పుత్రుఁగోరి

౫౮. పడసెనాసీస్సుమర్యాదఁ బ్రాక్తనర్షి
దంపతులవల్ల ధర్మంబు దారియదియె.
దివ్యఋషిచంద్ర నిర్మితాతిథ్యములను
దేరిమీఁదియాయాసంబు దీఱఁగాను

౫౯. మునియురాజ్యాశ్రమమునిర్మై మొనసినట్టి
కులపతిఁగూర్చి రాజ్యంబు కుశలమడిగె.
వైరిపురములుదహియించి వాఙ్నిపుణతఁ
జమరువడసికుబేరుని సాటిగాంచి

౬౦. తగుదిలీపమహారాజ ధర్మవేది
యామునీంద్రునియెదుట నిట్లనియె నొదిఁగి.
సప్తరాజ్యాంగములమీ ప్రసాదమహిమ
కలిమినారాష్ట్రమునను కుశలముగలదు.

౬౧. దైవమానుషకృతవిపద్భార మెల్లఁ
గరుణతో మారుసేయంగఁ గలుఁగమీరు
మాకునింకేమికొదవ ? సేమంబుకలవె ?
నయనములకు నగోచరులయినయరుల

౬౨. మాటలోఁబరిమార్చు మీమంత్రములకు
నెదుటఁగనఁబడ్డ వైరులనీల్గఁజేయు
మాశిలీముఖములు తూఁగుమాటలున్నె?
హోతృపుంగవనీ వగ్నిహోత్రమందు

౬౩. వేల్చుచున్నహవిస్సు కా వృష్టిరూప
మెత్తివఱపునవాడు పయిరులనెల్ల
నుద్ధరించుచునుండె జగద్ధితముగ.
ఘనభవద్బ్రహ్మ వర్చసకారణమున

౬౪. జనులునూఱేండ్లు నిండినమనువువడసి
నాదురాజ్యంబునం భయమేదియీతి
బాధపేరైనఁదెలియక ప్రబలుచుంద్రు.
బ్రహ్మమానసపుత్ర సంభావ్యగుణుఁడ

౬౫. నీదయాదృష్టి నాపైనినిండిపార్ల
నాపదలు మూలమూలలనంతరింప

సంపదలు హెచ్చకుండునే తెంపుతోడ?
అయినమీకోడలయిన యీయబలయందు

౬౬. నాకు సంతానమింకఁ గానఁబడకుంటఁ
జూచి భూదేవి మిగుల సంకోచపడెడు
దీనయై రత్నగర్భ సద్వ్రపయయ్యె.
వంశవిచ్ఛేద మూహించి వంశ్యులైన

౬౭. పితరులెల్లఁ బిండములు నా వెనుక వేయఁ
దమకు నెవ్వరు లేరని తలరిక్రుస్సి,
శ్రాద్ధములఁ బితృ భోజ్యముఁ జప్పరించి,
దిగవిడువెకాని తృప్తిగాఁ దినుటలేదు.

౬౮. మీఁదటను నాకుఁ దమకుఁ దిలోదకములు
విడుచువారలుండరటంచు వేడియూర్పు
లిచ్చి నాయిచ్చునుదకంబు వెచ్చవడఁగఁ
బుచ్చుకోనొల్లరు పితాళ్లు, ఫ్రాని నిజము.

౬౯. యజ్ఞములు సల్పుటను విశుద్ధాత్మఁ బెరసి
లోపముండుట సంతతిలేఁగోన, నేను
జక్రవాళమహాగిరి చందమునను
గాంచుచుంటిఁ బ్రకాశాప్రకాశగతులు.

౭౦. తపసుదానంబు గలిమిని దప్పకుండఁ
బారలౌకికసౌఖ్యంబు పడయవచ్చుఁ
గాని, పరిశుద్ధవంశ సంతానముననొ,
యైహికాముష్మిక సుఖములందఁదగును.

౨౧. అట్టిసంతానలబ్ధి లేనట్టినన్ను
నాశ్రమస్థలి నీరోగ్వియుచరసినట్టి
మొక్కపైనుండుప్రేముడి కెమక్కవగను
బ్రోతువీదశకీవెట్లు పొకక్కుందు?

౨౨. భవ్యసృష్టికర్తా? భగవత్స్వరూప?
అంత్యమా నాపితౄణము, వ్యాధికతనఁ
గట్టివేయంగఁబడి దోమకాటుఁజిక్క
పఱవయత్నించు హస్తికిబంధనంబు

౨౩. వలెను నాకునోసంగు దుర్వారబాధ:
కాననిక్ష్వాకువంశ ప్రకాండులకును
మేలు సేయంగసిద్ధులఁ జాలమీకు
శక్తిగలదుపితౄణ విముక్తఁజేసి

౨౪. నన్నుబ్రతికింపు మోతండ్రి, నయముమీఱ!
అనిదిలీపమహారాజు మనవిచేయ
నాఋషియుసుత్తమీన మహాహ్రదముపగిది
ధ్యానతత్పరతను తెప్పలాఱ్పకుండి

౨౫. యంతలోదివ్యదృష్టి నైనవనినాథు
సంతతిప్రతిబంధ బీజంబెఱింగి
పలికెనిట్లని యెదుటభూపాలుఁగూర్చి.
"తొల్లియింద్రుని సేవించి మళ్లిభువికి

౨౬. నీవువచ్చెడునప్పుడు త్రోవలోను
గల్పకచ్ఛాయక్రిందను గామధేను

వగపడఁగనీవును బ్రదక్షిణార్ఘ్యయంచు
దానినెఱిఁగిఋతుస్నాత రాణిఁదలఁచి

౨౭. ధర్మలోపభయంబునఁద్వరపడుచును
సత్కరింపకసాఁగితి సాధుపణితి.
అప్పటుసుర నైచికియాగ్రహపడి
"సంతుఁదలపోసినను దిరస్కారబుద్ధిఁ

౨౮. జూచిచూడకపోయెదు, చూడునీవు
నామసంతతిగొలిచి మన్ననలుగొనక
సంతుగలుగంగఁబోద" నిశాపమిచ్చె.
మేటిమదగజ మొకఁడప్డుమిన్నువాఁక

౨౯. ఘీంకరింపంగ నాక్రందుక్రిందమడుఁగు
శాపశబ్దమువినరీవు సారధియును.
నీ మనోభీష్టసిద్ధికి నేడుసఫల
మాటనునాటి శాపమేయడ్డపడెడు.

౩౦. పూజ్యపూజలుసలుపమిఁ బుడమినరులు
శ్రేయమభివృద్ధి యెప్పుడు జెందరుగద.
ఇప్పుడాతెఱగంటియావొప్పుమీఱ
నప్పతియొనర్చు చిరకాలయాగమునకు

౩౧. ఘృతహవిస్సులు గురిసెడువ్రతముమీఁద
వ్యాళపిహితకవాట పాతాళమందు
మిన్నులంత్రైయధిష్ఠించి యున్నఁగాని,
నీవుశుద్ధాత్మ గల్గిపత్నీసమేత

ర-౨. ముగనుదత్పుత్రినందిని బూజసేసి
తల్లికింబ్రతిగాను రంజిల్లఁగంటి
వేనినీకోర్కె లీడేర్చునిదినిజంబు.
అంచునాసంయమి యుపదేశించుచుండఁ

ర-౩. గానెతద్ధవనము గుర్వఁగడఁగుకామ
ధేనుసత్సుతనందనీ ధేనువట్టె
వచ్చెనచ్చటికిని బ్రాంతవనమునుండి.
ననలనునుపును వానియెల్లనయుఁగల్గి

ర-౪. పయినఁదెల్లని వెంద్రుకవంకసాఁగఁ
బూఁపచందురు నౌదలఁబూనునట్టి
సంజకెంజాయ లాపేయజాడఁదెలిపె.
బానకంటెనుజానగు దానిపొదుగు.

ర-౫. లేఁగదూరానఁ బొడగన్న వేగిరంబ
గోరువెచ్చనిపాలను గురిసిపుడమి
తడుపుఁదత్సుతి స్నాతయాధన్యుఁడెపుడుఁ
బూతతరుఁడగునవభృథ స్నాతకంటె.

ర-౬. అట్టుసేరంగ నావేల్పుటావుపెయ్య
కాలుత్రొక్కిళ్ల తేఁగిన ధూళిదాఁకి
చెంతఁగూర్చున్న యారాజశేఖరునకు
వివిధతీర్థనిమజ్జన వేళకంటె

ర-౭. మేనునిలువెల్లనుబవిత్ర మైనదపుడు.
శాకునికసత్తముండైన సంయమియును

బుణ్యదర్శనసురగవి పుత్రిఁజూచి
రాజుకోరికలీడేఱు నోజఁదెలిసి

౭౭. యిట్టులనియెనుయాజ్ఞ్యఁడౌ నృపతితోడ.
‌«అదిగొసురధేను పుత్రికళ్యాణధాత్రి
తలఁచుకొంచుండువేళనే తానువచ్చె,
నీయదృష్టముపండెను నేఁటితోడ,

౭౮. నీదుకార్యము సిద్ధించు నేడుతేపు.
నేడుదొరకొనిదీని వెన్నాడియడవిఁ
గందమూలఫలాదులఁ గడుపునూడ్చి
విద్యలభ్యాసలభ్యమౌ విధముగాను

౭౯. దీనినిరతానుసరణిమైఁ దేవ్పితత్స
దయనుబడయంగనెంతయుఁ దగునునీవు.
కూరుచుండుమునీవది గూరుచున్న,
నేప్పమైనిలుమీయది నిలిచేనేని,

౮౦. సంచరింపుమీతోనది సంచరింపఁ
ద్రావుమీనీరమదినీళ్లు ద్రావునపుడు,
అనుసరణమన్నదిదిగాఁగ నరయుమదిని
నీదుభార్యయన్నాహమును నేమమొప్ప

౮౧. దీనినర్చించి యధికభక్తినుతిమతిని
బంపుచును తేపకడఁదపో వనముదాఁక
మఱలఁగొనితెచ్చునదిమునిమాపులందు.
ఇట్టులీవుప్రసాదము పుట్టువఱకు

౯౩. నందినీపరిచర్య సేయందలంచి,
వెడలుమీాయిప్పుడే "తథాఽవిఘ్నమస్తు"
పుత్రవంతులలోఁ బేరు పొందఁగలవు;
నమ్ము నామాట, రాజ! మీా నాయనవలె.

౯౪. దేశకాలజ్ఞుఁడైన నృదేవుఁ డంత
నాలుదానును నైకకంఠ్యంబుగాను
గురులతో "స్వామి! చిత్తము, గురుని యుక్తి
పద్ధతినివ్రతమాచరింపఁగలమనిరొ"

౯౫. వినయనమ్రత్వ మెంతయు వింతఁగొలుప.
సత్యవాక్యప్రమాణ దోషజ్ఞుఁడుపర
మేష్ఠిమానససుతుఁడు వసిష్ఠుఁడపుడు
తలఁచినఫలంబునకును సాధనముగన్న

౯౬. రాజదంపతులకును నిద్రాసమర్హ
శయ్యకల్పింప నూహించి క్షత్రశయ్య
నీకవ్రతతత్పరత్వము నెదగణించి
దర్భశయనాదిసామగ్రి దాల్చె నాఁడు.

౯౭. చ॥ తనకును భార్యకున్నిలువఁ దగ్గదియంచువ
సిష్ఠమానిచూ । పినకుశశయ్యపైనొఱఁగి పెండ్లము
మిక్కిలి సేమమొప్పఁ బ్ర । కన్నెనిదురింపఁబండు
కొనిక్షాత్రవతంసుఁడు వేఁకువం డెమేల్ । కనియె
ను వేదపాఠములు కర్ణపుటంబులు చిల్లువుచ్చఁ
గాఁ॥

౧౮. ఆ॥వె॥ తొంటికవులయూహధోరణులిప్పటి।
వారికెల్లఁదేఁటపఱుపఁగోరి।
దీనిఁదెనుఁగుసేయఁదివిరెనుగురుదయా
వావిలాలవాసుదేవశాస్త్రి॥

ద్వితీయసర్గము.

తెల్లవాఱునరేశ్వర తల్లజుండు
సాధువినయధురీణ యశోధనుండు
దూడపాల్గ్రోలియెంతయు దొడ్డిపర్వఁ
గట్టుమట్టకుఁబలుపునఁ గట్టిదానిఁ

౨. దల్లిగోవునగై సేయఁ దనదుభార్య
వనముకైత్రోలె ఋషిధేనువునుముదమున.
ధన్యసాధ్వీలలామసుదక్షిణాంబ
విప్పుగొరిజలుదగిలి పవిత్రమయిన

3. పాంసుజాలంబుగప్పిన బాటబడిని
శ్రుతిపదార్థమనుసరించు స్మృతివిధమున
నడచిపోయెనుశుద్ధమా నసముకలిమి.
అమలకీర్తిసురభి కరుణార్ద్రుఁడైన

౪. రాజుమఱలించిదయిత సురభితనూజ
సంద్రములునాల్గునాలుగు చన్నులుగను
నేలినట్టులెభూగోవుఁ ద్రోలెదాను
మనువుసంతతిబిరుదును మందలించి.

౫. ఆత్మరక్షాపరుండయి యతఁడు వెంట
వచ్చుచున్నట్టి తక్కిన వారినెల్ల
వెనుకఁ దిగఁబడ నెంతయు వేడుకొనియె
గోవుకన్నాకుచో భక్తి గావుకొనఁగ.

౬. సాధురక్షకుఁడు దిలీపచక్రవర్తి
పచ్చపచ్చికఁ దెచ్చి యందిచ్చుచుండి
లాలనము చేయుచును గంగడోలు గోఁకి
యడవియీఁగలు వాలనీ కవలఁ బుచ్చి

౭. యిచ్చవచ్చినచో మేయ నిచ్చి సౌర
భేయి దిక్కున శుశ్రూష చేయుచుండె.
పండుకొనియెడు వేళలఁ బండుకొనుచు
నిలఁబడిన తావులను దాను నిష్ఠ నిలిచి

౮. లేచినడయాడఁ దాఁగూడ లేచిపోయి
నీరు ద్రావంగ నిల్చిన నీరుగోరి
నీడవలె నిట్లు నందినిఁ గూడిచనియె.
రాజచిహ్నంబు లాతపత్ర ప్రభృతులు

౯. లేనివాఁడయ్యు నారాజు లోనమదము
గలిగి పయికిని లేనట్లు గానిపించు
హస్తిరాజువలెం బ్రతాపాదులెల్ల
నూహ్యములు గల్గియెంతయు నొప్పెసంగె.

౧౦. జుట్టుసిగగట్టి తీవియ జొంపములను
నెక్కు వెట్టిన విల్లుచేఁ జక్కఁబూని

ధేనురక్షామిషంబున మానవపతి
దుష్టవనసత్త్వములఁజంపఁ దొడరితిరిగె.

౧౧. పార్శ్వచరులనుడించినం బార్థివుండు
వనమునందలిప్రక్కల పాదపముల
మీఁదియున్నత విహంగనినాదగతులె
వనవిశేషంబులెల్లఁ జూపినటుతోఁచె.

౧౨. గాలిచేనూఁపఁబడ్డల తాళులపుడు
గాలిచెలికానిఁబోలిన కాంతివెల్గు
తేనికెదురయిపూవుల వానఁగురిసెఁ
బురజులాచారలాజలు గురియుక్రియను,

౧౩. నరపతిసుధన్వియై భయంకరుఁడునయ్యుఁ
గరుణదొలికెడునెమ్మిని గాంతిబలిమి
నాఁడుజింకలుగన్విచ్చి చూడఁదగియె.
మనుజపతివనదేవతల్ తనయశస్సు

౧౪. పొగడికొనుటవలెంగాలి పోసికొన్న
వెదురుబొంగులమ్రోఁతలు వినియెబిట్టు.
గొడుగువ్రతహేతువున వీడిబడలియున్న
పుడమియొడయునిపైబత్తి పొడమిపవనుఁ

౧౫. డస్సితరుతతినూఁచి పూలన్నిరాల్చి
కొండవాఁగులతుంపరల్ మెండుచల్లి
యలఁతపోఁగొట్టె రాజునకవ్వనమున.
రక్షకుండయివనము నారాజుచొరఁగ

౧౬. వానలేకాటిపోయెద వానలంబు.
వింతఁగొల్పుచు ఫలవృష్టివృద్ధిహెచ్చె.
సత్వములుతమ సహజవైషమ్యమెల్లఁ
గలిపిమున్నీటమెలఁగెను గలిసిమెలసి.

౧౭. కెంజిగురుగ్రేణిసేసెడు కంజహితుని
కాంతియునునందినియును దిగంతరమున
సంచరించిపవిత్రత సంస్కరించి
యరసినిలయంబుచేర దినాంతమందు

౧౮. దేవపిత్రతిథినిరత తృప్తికొఱకు
సాయపడునందినికి వెంటఁ బోయెనృపుఁడు.
సజ్జనార్చితుఁడాతని సరసగూడ
నందినిసదర్చితసువిధానప్రయుక్త

౧౯. మైనయాస్తిక్యబుద్ధి చందానవెలసె.
మఱలిపోవుచుఁగాంచెను మనుజవిభుఁడు
పడిదలంబొర్లిగట్టెక్క పందికదుపు
నెలవుకొనుమ్రాఁకులంజేరు నెమ్మిబారు

౨౦. లేఁతపచ్చికనేలల లేళ్లచాలుఁ
గలిగిచీకటిగ్రమ్మెడు గహనతలము.
ఎట్లుకైసేసినదియొ యొంటీఁతపెయ్యా
పొదుఁగుభారంబుమైవేల్పు మొదవుకూన

౨౧. రాజునట్లేశరీర గౌరవముచేత
రాణిదెచ్చెనువిపిన మార్గంబునకును.

వెనుకనైనందినికిఁజను విభునిఁగాంచు
రాజ్ఞికన్నెప్పలార్పక బ్రతిజనంబు
౨౨. జలముద్రావంగ గమకించుశ్రద్ధతోడ.
రాజదంపతులకు మధ్యఁగ్రాలుగోవు
చనెనహోరాత్రముల సందుసంధ్యభాతి.
అక్షతలగిన్నెఁబూని సుదక్షిణాంబ
౨౩. పాలనోండ్చెడునావేల్పు పాఁడియావు
వలగొనినమస్కరించికొమ్ములనడుమను
గార్యసంసిద్ధికినిద్రోవ గాగణించి
యధికభక్తినిశ్రద్ధను నర్చచేసె.
౨౪. దూడఁజూడంగనెంతయు మమికిపడియు
సంచరింపకయే స్వీకరించెఁబూజఁ
నందినియు ; రాజురాజ్ఞి యానందపడిరి.
సత్యముగను మహాత్ములసత్ప్రసాద
౨౫. చిహ్నములుఫలమునకుఁ బోచిళ్లుచల్లు.
అధికవిఖ్యాతిరాన సహాయగతిని
శత్రువిచ్ఛిత్తి చేసినచక్రవర్తి
వలనుగనరుంధతీ వసిష్ఠులకునెఱఁగి
౨౬. సాంధ్యకరణీయములుదీర్చి చట్లనిండఁ
బాలువిదికినపిమ్మట భక్తిమెఱయఁ
గానుసేవించెనందినీ కామదోగ్ధ్రి.
బలులుదీపంబులునుజుట్టు బలియనాల

౨౭. గాపరితనంబుగయుకొన్న భూపవరుఁడు
పెండ్లమునుదానుగూర్చుండి పేయమేయ
నిదురపోవంగనదియొయ్యు నిద్రఁజెంది
లేవనదిరేపకడఁగూడ లేచుచుండె.

౨౮. బహుగుదినులపాలింటి పుడుకుఁజెట్టు
మహితకీర్తిమంతుఁడురాజు మహిషితోడఁ
బయినిజెప్పినయట్లుగో వ్రతముసల్పి
తనుజలాభంబుతలపోయు చునుమనంగ

౨౯. వడిగముయ్యేడుదినములు గడిచిపోయె.
మఱుదినంబుననందిని మహిపమాళ్ళి
భక్తిద్రఢిమపరీక్షింప వలనుచూచి
గంగపొంగెడునెలవు కుఱుంగటబలు

౩౦. మించులీనంగఁబచ్చిక మంచుకొండ
లోయలోనొక్క పెనుగవి లోనదూఱె.
క్రూరమృగములునందినిం జేరలేవ
టంచుభయమేదిరాజు హిమాద్రిశోభ

౩౧. కచ్చెరువడంగనంతలో నతనికంట
బడకయొకసింగమాగోవు మెడవడిగను
బట్టియాడ్చెబలాత్కృతిఁ బయికిదుమికి.
అంతనందినియార్చెదిశావకాశ

౩౨. ములుఘుణిల్లనిమార్మోయ మలవడంక;
నార్తసాధువునృపతియయ్యార్తివిన్న

తోడనేపగ్గములుగట్టి తోడినట్లు
వానిదృష్టిమరలెను బర్వతమునుండి.

౩౩. నిండుజేగురుగప్పిన కొండనెత్త
మంమలొద్దుగుమ్రానుండు నందమునను
బాటలపునందినిపయిని బ్రభలువెలయ
నెక్కికూర్చున్నకేసరి నృపుఁడుగాంచె.

౩౪. బలిమిమైయమపురికిని బంపివైరి
వీరులనుదీనసంత్రాణ బిరుదుఁడైన
సింహయానదిలీపరాట్ఛేఖరుండు
కెరలియభిభూతికమ్మహాకేసరినాగిఁ

౩౫. జంపగానంపపొదిలోని శరమువట్టఁ
గానిబాణంబులాగఁ బోఁగానుగోళ్ల
కాంతులెల్లనుబక్కి తెక్కలనుగ్రమ్మ
వడిగఁగుడిచేయిబిగియించి పిడికిలోఁగఁ,

౩౬. జిత్తరువువోలెఁగదలక చేయినిలిచె.
సింహమహిమంబు మిక్కిలి చిత్రమయ్యె.
చేయిస్తంభింపఁగోపంబు చేటువెరిగి
చెంతనపరాధిశిక్షింపఁ జేరలేక,

౩౭. కఠినమంత్రౌషధమ్ములఁ గట్టువడుట
బలముసగ్గియుబుసగొట్టు పాముపలెను
మేనుభగ్గునమండఁ గంపించెనృపుడు.
చిక్కవడ్డట్టిగోవును నొక్కిపట్టి

౩౮. సింహమాత్త్రీయశక్తిక చ్చెరువుపడుచు
మనెడుసత్పూరుషసహాయు మనుమహోన్న
వాయచిహ్నంబుహర్యక్షు బలపటిష్ఠుఁ
బలికెనిట్టులుమానవ వాక్యములను.

౩౯. చాలుభూపాలనీప్రియా సంబుమాను
మిప్పుడస్మరిఁబోసినం దప్పిచనును.
జెట్టుఁగూల్చెడుగాలికి గట్టువడునె?
ధారుణీనాథ కైలాస గౌరవృషము

౪౦. నెకటఁదలపెట్టుశివుపద స్పృకుటఁదగిలి
నాదుపృష్ఠముపూతమై నదికరంబు
శైవమంత్రద్రఢిష్ఠమా సాంద్రభక్తి
గొన్నకుంభోదరుండని కుంభసముఁడ.

౪౧. మానవేశ్వరయిదిగో పెన్మ్రాఁకులకును
బ్రోదికనుగొంటెదేవదా రుద్రుమంబు
మంచుఱాచూలి పాలిచ్చి పెంచునట్లు
పెంచెనీర్వోసికావున వృషభవాహ

౪౨. నుండుదీననుగాంచెఁ దనూజలబ్ధి.
మున్నొకానొకదినమున మోటయడవి
యేనుఁగొకటిదీనితో మేనురాయ
వాడివగుడయిజెరడెల్ల నూడిపోయె.

౪౩. అదివినుచుఁబార్వతీదేవి యసురవరుల
చేఁగుమారుండునొగులుటల్ చెవినిబడ్డ

నాఁటివలె నేఁడ్చె నొండఁ గన్నీటికాల్వ.
నాఁడెసుమి నన్ను నేనిక సూఁడుగాఁగఁ

౪౪. బంపినాఁడట ముమ్మైన వాలుదాల్పు
వ్రానుదరిసిన మెగముల వ్రందఁజేసి
యద్రిపుక్షిని నిదురింపనానతిచ్చి.
శంభునిర్దిష్టభోజన సమయమునకుఁ

౪౫. జేరవచ్చినదీగోవు చిక్కె నాకు
దీనిశోణితపారణ నేనొనర్తు
రాహువిందునిసుధఁబోలెఁ బ్రబలుతృప్తి.
దిగ్గునే లేచిపొమ్మోయి సిగ్గువదిలి

౪౬. గట్టిగురుభక్తినీయెడ గలదుచాల
శక్తిచాలక కార్య మశక్యమయిన
శస్త్రధరులకదియ పయశస్సుదేదు
కీర్తిలోపంబటంచు శంకింపఁబోకు.

౪౭. పోతుసింగంబువలికిన పొగరుమాట
లాలకించిదిలీప మహాధిరాజు
తనదుశరములుకొఱగాక దర్పకారి
మహిమకావుటఁదానను మానపడక

౪౮. తొంటిబాణప్రయోగమే గెంటుదినగఁ
ద్ర్యంబకునివీక్షణంబున స్తంభపడుచు
వజ్రమేయంగనేరని వాసవుక్రియఁ
గంపమొందియుట్లనియె సింగంబుతోడ.

౪౯. అలవుచెడిపోయిమరియుఁజే బలిమిసచ్చి
యున్ననామాటలకు నవ్వకుంటవింత.
అయినజీవులయంతస్సు లన్నినీకు
నెఱుకగావునఁజెప్పుదు మదీప్సితమ్ము.
౫౦. సర్వసచరాచరజగత్ప్రచయములకును
రమణసృష్టిస్థితిలయ కారణుఁడుగురుఁడు
పరమశివమూర్తిపూజ్యుఁడై పరగునాకు.
ప్రాణములుమిడుకాడనీ పాలఁబడ్డ
౫౧. మునివసిష్ఠులగోరూప ధనముఁగూడఁ
దగదుపేక్షింపనీయట్టి ధన్యునకును. • •
కాననాశరీరంబెఱ గాగ్రహించి
ప్రొద్దుగుంకంనేలేఁగఁ బొడగనంగ
౫౨. నుఱుకునీధేనువును విడ్వమోయికరుణ.
అంతగోఅలకాంతులు సంతమసము
ప్రస్సిపోఁజేయహాసియించిపలికెనిట్టు
లాడయనికిశివభక్తుఁడౌ యూధపారి.
౫3. కాంచుమేకాతపత్ర జగత్ప్రభుతయుఁ
గాంతయౌవనస్థితియు బంగారుమేను,
నొకర్ల-యల్పఫలంబుకై చకర్ల-డంతె?
మిన్ననీకంటెమాఢ్యమం డెన్నఁబడఁడు.
౫౪. భూతదయనీకుఁగలదని బొంకెదేమొ
నీవుచచ్చినగోవాండె జీవమొందు

నీవుబ్రతికినలక్షల నీదుప్రజలఁ
దండ్రివలెఁ బ్రోచిరక్షింపఁ దగుదువయ్య.

౫౫. మునికిఁగోపంబువచ్చునే మోయటన్న
నొంటియావునుగోల్పోయి మంటగలుపు
నంతగోపంబువడియెదు నాఋషికిని
గుండపాదుఁగులగోవులు కోట్లొసంగి

౫౬. యతనికోపంబుచిటికలో వాప్పఁగలవు.
నిఖిలశుభములనుభవించు నీదుమేను
గాచుకొనిపాపమునకు సంకోచపడకు.
వృద్ధసేవనమునకు నాయింద్రరాజ్య

౫౭. మునకుభేదములేదని వినమెశ్రుతుల ?
అనుచుసింగమ్ము వాక్రుచ్చి యాఁగియుండ
గుహలుమార్మోయనచ్చలి కొండప్రేమఁ
దానుఁదద్భంగిఁజెప్పిన తగవుదోఁచె.

౫౮. సింహపాదంబుక్రిందటఁ జిక్కువడుచుఁ
బొరిఁబొరిందన్నుఁజూడంగ సురగవిసుత
కరుణమేపారరాజుకే సరికిననిమె.
క్షతమువలనఁదరింపుగా క్షత్రమయ్యెఁ

౫౯. దద్విరుద్ధతగల్గిన ధాత్రిపతికి
రాజ్యముండిలేనట్లె సర్వమ్మువమ్ము.
నిందమ్రోసినబ్రతుకునా కెందుకవల ?
సూటిగాఁబెఱియావులు కోటులైన

౬౦. సాటిరావునందినికిని జకర్గనమ్ము
కామధేనువునకునుదగ్గదుగుణమునఁ
గానమునికోపమార్పంగ లేనుదాన:
అట్టిగోవిట్టువడుటనిన్ బట్టిగాదు
౬౧. నిన్నుఁబట్టినభూతేశు నెన్నిలాంగె.
తగుదెపట్టనింజూడు నీమొగముఁజూడు?
ఇట్టిమహిమలుగలగోవు నట్టెవదిలి
బదులుగానామొడల్ గొన్న బ్రతికెదీవు.
౬౨. ఋషికిహోమాదులనులోప మేమిరాదు.
తెలియవిను సింహరాజుమా దేవదారు.
వృక్షరక్షణనీకెట్టి విధియొనాకు
ధేనురక్షణమట్టి విధియయటంచు.
౬౩. స్వామిభక్తినినీకునేఁ జాలువాఁడ.
నేనువధ్యుఁడఁగానని నీకుఁగరుణ
వొడమెనేఁగీర్తిదేహిత్వ ముడుగకిమ్ము.
మాదృశవివేకులకును సింహంబభౌత
౬౪. మైనయీదేహయష్టి పైనాస్థలేదు.
కలిసిమాటాడినంతనే చెలిమిగలుగు ;
నట్టిస్నేహంబుమనకీవ నాంతమందు
భయులకునుసమకూడె దైవాత్తుగాను;
౬౫. జెలిమికానికుయ్యాలింపశ్రేయమొదవు.—
వల్లెయనిసింగమాగోవు వదలిపెట్టె.

తోనహస్తాదులెల్ల స్వాధీనపడగఁ
గైదువులకట్టడించి యాత్మావరుండు
౬౬. మాంసపిండమువలెనిజ హింసకోర్చి
మృగపతికినర్పణముగాను మేనొసంగె.
అపుడుసింగంబుతనమీద నడుగులిడెడు
క్రమముభావించురాజు శిరస్సువంచి
౬౭. నిలువదివ్యులు పూలవానలుగురిసిరి.
అంత "బాలకలెమ్మ"ను నమృతవాక్కు
నొకటివినిలేచిముందటి సుకృతిపండి
జనవరుఁడుతల్లివలెబ్రేమోలఁజన్నులవిసి
౬౮. పాలుగురిసెడునందిని భవ్యఁగాంచె.
సింగమగపడకేపోయెఁ జెల్లచెదరి.
అచ్చవడినిలుచుండిన ధేనిఁజూచి
నందినీధేనువిట్లనె నయముమీఱ:
౬౯. నిన్బరీక్షింపఁగోరుచు నేనెయిట్టి
మాయనెఱపినదాననను మనుజనాథ.
ఋషిమహిమవల్లఁబట్టదు మృత్యువునిను
దక్కఁబ్రముక్కఁడిమెకములు లెక్కయేమి.
౭౦. పుత్రనీగురుభక్తి సంపూర్ణతకును
మెచ్చితింజాలనీకునా మీఁదిదయను;
నేనుగేవలక్షీరాల నిచ్చునావు
గానుసూతుష్టనైతిని గామదోగ్ధ్రిఁ;

౭౧. గోరకలునీకుఁగలవన్ని కోరవయ్య.
బహువనీపకులను బ్రోచి బహుళకీర్తి
గాంచి త్రిజగతీవీర విఖ్యాతివడసి
నట్టియొడయఁడు ధేనువు నెట్టయెదుట

౭౨. దీనుఁడగుచు సుదక్షిణాదేవియందు
వంశకర్తమహాకీర్తి వైభవుండు
వైనతనయుయాచించె బద్ధాంజలియయి.
సురపయస్వినియదివిని కరుణవడసి

౭౩. యక్లైకానిమ్ముపుత్ర యొకాకుదొన్నెఁ
బిండినాపాలుఇందుతప్పదుమీ నిండుమతిన
టంచునాజ్ఞయొసంగిన నపనిభర్త
యనియె—నోతల్లి నీలెఁగతనియఁగుడిచి

౭౪. హోమవిధికిని జెల్లినపై మిగిలిన
పాలుగ్రోలెదనమ్మనే నేలుపుడమిఁ
గోరియాజవపాలును గొన్నరీతి
నందిమానీంద్రునానతి గొందునదియు.

౭౫. ఇటునృపతివిన్నవించిన ఋషిగవియును
హృష్టురాలౌచు, వెంటనే హిమవదవని
ధరమునందుండి వెనుక భూధవుఁడురాఁగ
నశ్రమంబునఁజేరె ఋష్యాశ్రమంబు.

౭౬. అంతనారాజునందిని హర్షమొంది
తనకొసంగినవరమునా మునికిఁజెప్పి

పిమ్మటను గ్రమ్మఱను జెప్పె బ్రేయసికిని.
భవ్యచారిత్రసజ్జన వత్సలుండు

౨౭. భూవిభుండప్డువత్స హుతావశిష్ట
నందినీస్తన్యములు తదాజ్ఞఁగొని గ్రోలె.
ప్రొద్దుపొడువంగగోసేవ భోజనంబు
చేసినిలుచున్నరాజు రాజ్ఞినివసిష్ఠుఁ

౨౮. డంపెఁదత్పురమునకు స్వస్త్యయనమిచ్చి.
మహీపతిప్రదక్షిణించి నమస్కరించి
శ్రుతిగతివసిష్ఠులకును నరుంధతికిని
హవిరధికదీప్తుఁడైన హుతాశనునకుఁ

౨౯. బిమ్మటసవత్సనందినిఁ బ్రీతనెఱఁగి
యితరమంగళాచరణముల్ హితవుమీర
సలిపితరలెసుదక్షిణా సహితుఁడగుచు.
ధర్మపత్నీసమేతుఁడై ధరణివరుఁడు

౩౦. తనమనోరథమీడేఱు టనుసుఖముగఁ
బథమునకాల్లుదగలక త్వరనుబోవు
రథమువిధమునఁజేరెను రాజధాని
శ్రవణసుఖముగనేములు రావమీఁయ.

౩౧. కనుబడకయుండయధికోత్సు కత్వమునను
గార్శ్యమొంది ప్రజార్థమై క్రమ్మరనున
వోదయమ్మునజనుల వినోదపెట్టు
రాజుజనములపాలిటి రాజెయయ్యె.

౮౨. అతనిఁగొలిచిరి ప్రజలు మహాదరమున.
భ్రాజితశచీపలక్ష్మియతా రాజమౌళి
గ్రాలఁజదలంబతాకలు జాలఁబార
జాలమే తెంచియెదురుకో సంతసించి

౮౩. భటసమూహంబెదుట బరాబరులువెట్టఁ
దూర్యనాదంబులెసఁగఁ బాథోధిమ్రోఁత
రీతిఁగయిసేసినట్టి పురిఁ సుఖప్ర
వేశమొందియాశీస్సిడ విప్రవరులు

౮౪. భుజగనాథప్రతిమనిజ భుజమునందుఁ
బ్రభుతసర్వసర్వం సహాభరముదాల్చె॥

ఉ॥ ఆకసమత్రినేత్ర ఫలమామరవాహినియ
గ్నిదేవుచే। నీకొనియుంపఁబడ్డ పరమేశ్వ
రునంశమునెట్లా యశ్లైతా। నాకమలా
యతాక్షి మగధాన్వయ జాతసుదక్షి
ణాంబది । క్షాకృతి తేజముల్ గొనిన
యర్భకు గర్భమునందుఁ దాలిచెఁ ॥

తృతీయసర్గము.

అప్పుడుసుదక్షిణకు నెల దప్పఁగానె
భక్తినోచిననోముల పంటయగుచుఁ
దోడిచెలికత్తెలంద నెంతోముదంబు
పరఁగియిక్ష్వాకుకులపరం పరకుమూల

౨. ముగనుదౌహృదలక్షణ ములుచెలంగె.
తనువుకృశియింపసొమ్ములు దాల్పకన్ని
మ్మోమువెలబాఱలొద్దుగు పూవువలెను
సాటిగాంచెసుదక్షిణ చదలవెదుక

౩. నెక్కడోఱిక్కగాన్పింప నొక్కకళయు
లేనిచందురుఁడపరాద్రి పైనిఁదోప
గ్రాలుచున్నవేఁకువ జామురాతిరికిని.
మనసుపడికచ్చికలుదిన్న మగువమోము

౪. పరిమళముమించముద్దిడి పార్థివుండు
తొలకఱింపఁగవేసంగి తొలఁగియడవి
కొలనిలోనీరుద్రావంగఁ గోరివచ్చి
ఘుమఘుమాయింపుమూచూచి దుమికిపాఱు

౫. గజమునకుఁగల్గుతృప్తిని గాంచినాడు.
మహిషికినివృత్తికలుగిన మనుసగుటలె
యాబిడకుఁబుట్టుసుతుఁడు దిగంతభూమి
భోజ్యముగనేలఁగలఁడను పొలఁకువొసఁగె.

౬. సిగ్గుచేతసుదక్షిణ క్షితిపుతోడ
నేమికావలెనోచెప్ప నిచ్ఛగింప
కుండుటయెఱింగి కోసలేశుండునామె
చెలులనడుగుచుఁ గోర్కెఁదీర్చెడునునిచ్చ.

౭. వింటిసాయాననాపృథివీవరుండు
వలచితనకోరువస్తువు స్వర్గమందు
దొరకునదియైనఁదేఁజాలు కరణిసులభ
మననెవేఁకటిపెండ్లము మనసుపడ్డ

౮. దేనినేనియునప్పుడే తెచ్చియిచ్చు.
నెలలుగడవంగనద్దేవి తలఁగినొగులు
లంగసౌష్ఠవమొంది పండాకులెల్ల
రాలిననిచినలతభంగి గ్రాలఁజొచ్చె.

౯. నెలఁతపొలిండ్లు నెలలునిండినకొలంది
బలిసిమిక్కిలిగా మొనల్ నలుపుమీరి
తుమ్మెదలువయిముసరిన తమ్మిమొగ్గ
లట్టె తెగడెను. రాజసింహంబుభార్య

౧౦. గర్భమునఁదేజరిల్లెడు నర్భకునిని
భూమిలోపలినిధులతోఁ బోల్చిగాను

జమ్మిలోఁడాఁగువహ్నికి సాటిగాను
జనసరస్వతిలోఁదాఁచు జలముపగిదిఁ.

౧౧. దేజమొందిపవిత్రుఁడౌ తెఱఁగునెఱిఁగె.
అన్నిదెలిసినయానృపుఁ డతివమీఁదఁ
దనకుగలయట్టియనురాగ దార్ఢ్యమునకు
మానససమున్నతికి స్వసంపద్గరిమకుఁ

౧౨. దనయలబ్ధికైపొంగు నుత్సాహమునకు
ననువుపడురీతిఁబుంసవ నాదికశుభ
కార్యములుజరిపెను యథాక్రమముగాను.
అష్టదిక్పాలకళలంది యలరుమీఱు

౧౩. గర్భగౌరవమునలేవఁ గష్టపడుచు
రాజ్ఞితానటులింటికి రాఁగఁజూచి
చేయునోనుపచారముల్ చేయఁగాంచి
సంతసంబందెనుదిలీప చక్రవర్తి.

౧౪. గర్భపోషణవిషయమై గర్భవైద్య
కుశలులగునాప్తభిషజులు గుంపుగూడి
వలసినచికిత్సచేయింపఁ బడవనెలను
రాజచంద్రుఁడుకాలమై ప్రసవగతికి

౧౫. దరియుభార్యనువేదనం దలరుదాని
గాంచిగ్రీష్మాంతమునవలెఁ గాంచెసుఖము.
అయిదుగ్రహములు సూర్యుతోనంటకుచ్చ
గతినివెలుఁగంగఁదనదు భాగ్యంబుపండి

౧౬. సన్నొప్పులుహెచ్చిన శచికినెందుఁ
దీసిపోనిసుదక్షిణా దేవికపుడు
పుట్టెఁబుత్రుండు సాధనపూర్ణతకును
గడమలేనట్టియర్థంబు గల్గినట్లు.

౧౭. త్రిజగదభివృద్ధికొఱకెయా నృపసుతుండు
కోరియావిర్భవించిన కారణముగ
జన్మనిమిషానదిశలు ప్రసన్నమయ్యె.
వాయువులువీవసాఁగెను హాయిగొలిపి.

౧౮. హవ్యముప్రదక్షిణార్చులనందెనగ్ని.
సర్వముశుభంబెసూచించు జాడలెచ్చె.
ఆనడకిరేయిపసిబిడ్డ మేనిసొరు
పురిటిమంచంబునల్లడ బెరయగాను

౧౯. దీపములుదమకాంతుల దీప్తిదగ్గి
చిత్తరువుదివ్వెలయ్యెను జిత్రముగను.
పుత్రజన్మంబుఁదనకంతి పురమువారు
చెవులకమృతంపుసోనగాఁ జెప్పినపుడె

౨౦. ప్రభువువారికిఛ్ఛాత్రాత పత్రముభయ
చామరంబులుదక్కఁ నొసంగెనన్ని.
గాలిలేకచలింపని కమలములవి
ధంబునంగంటిఱెప్ప గడల్పకుండ

౨౧. సుతునిసుందరముఖమును జూచిరాజు
జలధిచంద్రోదయంబునఁ జెలఁగుక్రియను

బట్టరానట్టిసంతోష భరముదాల్చె.
శిష్టులుఁబురోధలైన వసిష్ఠమునులు

౨౨. వినుచుశుభవర్తమానము వెడలివచ్చి
జాతకర్మముదీర్ప నాచారఫణితి
రాజిలెదిలీపపుత్త్రుండు ప్రబలగతిని
సానఁబట్టినఖనిజంబు చందమొందె.

౨౩. నాఁటిసంభ్రమువర్ణింప నలువగలఁడె?
తుష్టినిచ్చెడుమంగళ తూర్యరవము
వారరమణులనృత్త శృంగారరచన
లీలఁగైసేసెనహహా దిలీపనృపతి!

౨౪. దేవిడీలోనె కాకుండ దివముఁగూడ.
కొడుకుపుట్టినసంతోష మడుగనేల
నృపతికినిహద్దుమీఱిన యెలమిపొంగి
వెదకికారాగృహస్థుల విడుదలకును

౨౫. సెలవొసంగెనుగాని యాచిత్రమేమొ
కానరాఁడయ్యెనపుడొకఖైదియైనఁ;
పేరయినవినకున్నఁ దప్పిదమనంగ
బందిఖానాలుఖాళీలు పడుటవింతె?

౨౬. కానియారాజుతాను పితౄణమునకు
ముక్తిగాంచిమహానంద మనుభవించె.
విభుఁడపుడుతానుశబ్దార్థ వేత్తయౌట
సుతుఁడుశాస్త్రపరిజ్ఞాన సుఖమువడసి.

౨౭. శత్రుసంహారరూపక సౌఖ్యమొంది
వర్ధిలంగలఁడంచు భావమున నెంచి
సార్థకంబగురఘునామ మర్థిఁ వ్రాసె.
పూర్ణసంపదగలతండ్రి పోషణమున

౨౮. రఘువాఁడలుచేసివర్ధిల్లెఁ గ్రమముగాను
సూర్యకిరణప్రవేశ విస్ఫూర్తికతన
వింతగానెలబాలుఁడు పెరుగుపోలిక.
మదినుమామహేశ్వరులు కుమారువలన

౨౯. నలశచీపురందరులు జయంతువలన
సంతసించినరీతిదత్సదృశుఁడైన
రఘువుఁబొడఁగాంచిరాజ్ఞియురాజవరుఁడు
బొందిరట్టిరెయగుట నానందగరిమ.

౩౦. మక్కివెక్కివచ్చిరాని మాటలకును
తల్లిదండ్రులుముద్దాడి రల్లసుతుని.
పిల్లనికిఁబంచిననుమాత్ర పితలప్రేమ
యొండొరులపయిఁగించి త్తునురిలిపోక

౩౧. జక్కవలకునువలెను జెంపెక్కసాఁగె.
ముద్దుకొమరుండువిద్దెము విద్దెమనఁగ
దాదవ్రేల్ పట్టిలేచిక్రిందపడుచుండఁ
దల్లిదండ్రులుకన్నుల తనివివడసి

౩౨. తమకుజేజేయొసంగ ముదంబుపడిరి.
పట్టుకోఁగనెమైగ గుర్పాటువొందవు

చిన్నికొమరునిఁదొడపయిఁ జేర్చిరాజు
తాదృశానందమెఱుఁగక దానికిమును
33. పెన్నరానియెలమి సామికన్నమూసె.
క్ష్మావరుఁడుతనయుత్తమ జన్మసుతుఁడు
గుణసమృద్ధినినిజవంశమునకుఁగీర్తి
దేఁగలండనిస్రష్ట యాత్మీయమూర్తి
34. భేదమగుచక్రీతనసృష్టి వృద్ధిపఱుచు
సగుణుఁడైయనినమ్మిన జాడనమ్మె.
సుకరలగ్నానఁబుట్టు వెంద్రుకలుదీయ
జులపములుపిల్లజుట్టును మొలిచియెగరఁ
35. దోడియీడగుమంత్రి పుత్రులనుగలిసి
యాటలాడచు నక్షరాభ్యాసమైన
నైదుబల్లును నేర్చి యామీఁదగుణిత
మభ్యసించెనుజలజంతు వాపగాము
36. ఖంబుగుండసముద్రంబు గాంచురీతి.
పిదపఁగొన్నాళ్లులిటుబడి చదువుచదివి
వడుగుచేయయథావిధి బాలరాజు
శాస్త్రవిదులైనగురువుల చక్కసకల
37. శాస్త్రములునభ్యసించెద చ్ఛాత్రమమువాని;
వలనసత్పాత్రమగుట నిష్ఫలముగాదు.
గురులమెప్పించెనారఘు వరుఁడుకళల.
నిశితబుద్ధియానారఘు నృపసుతుండు

౩౮. చూఱఁగొనుచు శుశ్రూషాది సుగుణగణము
నరుఁడనిలాతిపాతి నిజాశ్వగతిని
క్రమముగా నాల్గుదిక్కులు గడచుమాడ్కి
ముదముతోఁ జతుర్విద్యా సముద్రములను

౩౯. దాటె గురుజనశిక్షుమై నోటులేక.
రఘువు క్షితిలో నెదురులేని ప్రభువె కాక
ధనువునకుఁ గూడ గురువైన తండ్రివలన
నభ్యసించెను భక్తిమై నస్త్రవిద్యఁ

౪౦. బొంకముగఁ గప్పుకొనికటి జింకతోలు.
పెరిగికోడెమొగిత్తైన విధముదోఁప
నేనుఁగైనట్లు గున్నయే హెచ్చి హెచ్చి
శైశవంబును వదిలియా క్ష్మాపసుతుఁడు

౪౧. యౌవనముపీటవిడియు ప్రాయంబువడయు
నుతిగభీరతతో సుందరతలభించె.
తండ్రిరఘువునకపుడు గోదానకర్మ
పూర్వకంబుగఁ బరిణయంబు నెరవేర్పఁ

౪౨. పెండ్లికూఁతులు తత్సమావేశమునను
జంద్రగతదక్షజలవలె సంభ్రమపడిరి.
పడుచుతనమాట చేఁగాడి పొడవు చేతు
లలరిబలిసిన మెడకాయ తలుపువంటి

౪౩. వెడఁదయొమ్మును గలిగి పృథ్వీపసుతుఁడు
మేనిసొబగులఁ దండ్రికి మిన్నయయ్యె

వినయసంపత్తినతనికి వెలఁదియుండె.
అప్పుడుదిలీపనృపుఁడు నిజాత్మజాతు
౪౪. వినయమునసమ్మివిద్యా వివేకమునను
జాలఁగాలమునుండితాఁ జాలిమోచు
ప్రజలభారంబుబరువోటఁ బరిగణించి
కొడుకుయువరాజుశబ్దభా కుఁడనుగజేసె.
౪౫. వలపుగోరెడిసిరితమ్మి కొలఁకుపీడి
మాపులంగల్వలనుజేరు మాడ్కిఁ-రాజ్య
లక్ష్మియువరాజుపైనభి లాషపడియె.
గాలిదోడ్పడ్డఁగార్చిచ్చు గ్రాలునట్లు
౪౬. మబ్బులేనప్డుసూర్యుఁడు మండునట్లు
మదముగారంగనేనుఁ గుబెదిరినట్లు
రాజుయువరాజుగనియంద రాకపోయె.
రాజబంధులతోయువ రాజుదిగుగ
౪౭. విల్లుధరియించిచేరంగఁ బిలిచితండ్రి
తానుదేవేంద్రువలెను శతక్రతువులు
చేయసమకట్టినదియెల్ల చెప్పియాఁగ
తురగసంరక్షణంబుకై తోడువనుప
౪౮. నేగిరఘురాజుగుఱ్ఱంబు నెగిచిపట్టి
నట్టిరాజులగెల్చి హయంబుదేఁగ
నిట్లునెరవేర్చెనుదిలీప నృపతియొకటి
తక్కువగనూఱునశ్వమే ధములువరుస;

౪౯. నంతనూఱవయాగంబు నమరఁజేయఁ
దగినగుఱ్ఱంబువదలెనా ధరణిపమణి.
వెంటనడువంగరక్షకుల్ విల్లువట్టి
యఖిలదేశంబులదిచొచ్చి యరుగనచట

౫౦. నెవ్వరికినగపడకుండ నింద్రుఁడట్టె
వారువముఁబట్టియేదిక్కొ పాఱిపోయె.
ఏమిచేయంగఁదోఁపక నృపసుతుండు
వానిసేనాపతులుఱిచ్చ వడినిలిచిరి.

౫౧. అంతలోనందినీధేను వెంతొడయను
గానఁబడెవారియెదుట నాకస్మికముగ.
సజ్జనార్చితరఘురాజు సరగదాని
దివ్యముగుపంచితంబును దిగిచిదానఁ

౫౨. గడిగికొనఁజేతితోఁదన కన్నులపుడె
యింద్రియములకుగోచర మెపుడుగాని
వస్తువులఁజూచుశక్తి పొల్పడెనతనికి.
కనియెనరదేవసుతుఁడుతా ర్పుననుసూతుఁ

౫౩. డరదమునకునుగట్టఁబో నవలనివల
బయలజాడించినంగాళ్లు పట్టనీక
పగ్గములచేతగుఱ్ఱంబు పట్టికట్టి
యెత్తుకొనిపోవుచున్న దేవేంద్రునెదుట.

౫౪. పాటులేనివేగన్నుల వానిఁబచ్చ
గుఱ్ఱములవానిఁబొడగని గుర్తుపట్టి

యింద్రుఁడేగదయనినిశ్చ యించిమదిని
వానిఁద్రిప్పంగవిగ్గజ పలికెనిట్లు.

౫౫. "యాగభోగాలుభుజియించు నమరవరుల
కెల్లనధినాథుఁడవటంచు నీవుసకల
విమలచే జెప్పఁబడుదువు విదితముగను.
అట్టిదేవేంద్రనీవిప్పు డారయంగ

౫౬. దీక్షమాతండ్రిచేయ యత్నించుచున్న
యాగవిఘ్నంబుచేయఁగా న్యాయమౌనె ?
త్రిజగతీనాథుఁడవుదివ్య దృష్టిగలవు
యాగవిధ్వంసకులఁబట్టి యడఁచుటెల్లఁ

౫౭. బోయియిటునీవెవిఘ్నముల్ పొసగుతేని
యింకనిష్ఠలుభువిని దిక్కెదిపోవె ?
మఘవమాతండ్రిసలిపెడు మఖమునకును
ముఖ్యముగఁగావలయుగుప్తి మునువదులుమి ;

౫౮. యన్యులకుబుద్ధిచెప్పుమీ యట్టివారు
మలినపద్ధతిఁబోవుట మాన్యమగునె ?"
ఇట్లురఘురాజుచెప్పిన దెల్లవించుఁ
ద్రిప్పిరథముదివౌకః పతియునతనికిఁ

౫౯. జెప్పెనుత్తరమీక్రింది చొప్పుగాను
"క్షత్రియకుమారనీమాట సత్యమయినఁ
గీర్తిగోల్పోవఁజూతురే కీర్తిధనులు ?
చూడుమీతండ్రిక్రతువులు సౌరదినూఱు

౬౦. చేసినాలోకవిఖ్యాతిఁ జెనయఁదలఁచె.
ఒకఁడే కేశవుఁడు పురుషోత్తముఁడని
యెదురులేనిముక్కంటి మహేశ్వరుఁడని
ఋషులచేబహువిధముల నెన్నఁబడిన

౬౧. యట్లె నేనుశతక్రతు వనఁబడుదును ;
మూఁడులోకాలయందునీ మూఁడుపేర్లు
మాకుమువ్వురకునుదప్ప మరియొకనికిఁ
జెందనేరవులాతుల కందఁబోవు

౬౨. గాననీగుఱ్ఱమునుబట్టి నాను నేను.
తొలఁగుమివివాదపెట్టక తొందఱపడి
లేద-సగరతనయులు తొల్లింటినాఁడు
కపిలఋషిజోలికేగిన కారణమునఁ

౬౩. జన్నగతికినెనీవునుజనెదుసుమ్మ.”
అంతహయమునురక్షింప నరుగుదెంచి
చివరకింద్రునకర్పింపఁ జెల్లదంచు
రఘువుచెప్పెనతనికి నిర్భయముగనగి.

౬౪. “ఇంద్రనీకీహయముఁగొన నిచ్చయేని
యాయుధంబునుగైకొమ్మి హయమువెంట
రఘువువచ్చెఁబోవచ్చునె రాజసమున
వానిబాణపరంపర పాలుగాక.”

౬౫. ఇట్లుదేవేంద్రుతోఁజెప్పి నృపసుతుండు
తనయిషుధియందునమ్ములు దార్చియెదిరి

మొనకునిలఁబడెఁగుడికాలు ముందువెట్టి
చేవమీఱుచు సాక్షాత్తు శివునివలెను.

౬౬. రఘుశిలీముఖమింద్రునురస్సుగాడ
లీల నాతండు నడివానకాలమందు
మొయిలులో నేఁడురంగుల మొనయుతనదు
విల్లునందెక్కిడెనమోఘ భల్లమొకటి.

౬౭. రక్కసులమేనిపొగలాఱు రక్తమందె
ముందురుచిపడ్డసురరాజు ములికిరఘువు
ఱొమ్మునెత్తురుపైపయి చిమ్మిక్రోలె.
వెనుబడకదాననుగుమార విక్రముండు

౬౮. గావునఁగుమారుఁడయ్యు నాక్ష్మాపసుతుఁడు
తఱుగావెల్లటేనుఁగుఁ జటిచిచటిచి
కాయగాసిశచీక నద్దండభాగ
మకరికాచిహ్నితసురేంద్ర సుకరములను

౬౯. నాటితనయంకితంపు బాణంబునొకటి
నెమలిరెక్కలుగల్గు బాణమొకఁడుదొడి
యతనివజ్రధ్వజముత్రుంచె నతులమహిమ.
దీనలేఖర్షభుండును దివ్యలక్ష్మి

౭౦. పరులచేఁదలవట్టి యీడ్వఁబడినట్లు
భూపసుతుపయిఁగనరాక కోపపడియె.
హెచ్చియొండొరుఁగెల్వ 'గానింద్రరఘులు
గరుడపన్నగసమభయం కరములగుచుఁ

౨౧. గ్రిందుమీఁదులఁదూఁగు పత్రితతితోడఁ
దుములయుద్ధముచేసిరి, తొలఁగిరపుడు
దేవతలుసైనికులుడాల దిగులుపడుచు.
దిగధిపాలురయంశాన జగతిఁబుట్టి

౨౨. నట్టిరఘువుపఱపు తర్ప్చుటంపగములు
పూర్వదిక్పతిమాయింపఁ బోయిజడిసె
మేఘమొకవేళధారుణి మీఁదఁబడ్డ
నీటిపిడుగునుజల్లార్ప నేరనట్లు.

౨౩. చందనములందుటనుసువా సనలుగొలుపు
నింద్రముంజేతఁద్రచ్చిన సంద్రమట్లు,
మొరయువిలుద్రాటినాభూప ముఖ్యసుతుఁడు
పట్టితెగవ్రేసెనెలవంక బాణమునను.

౨౪. మచ్చరంబెచ్చికయికొని మఘవుఁడపుడు
ప్రబలశత్రువురఘువుపైఁ బర్వతముల
పక్షములగూల్పగానల వాటువడ్డ
ధళధళలుమీఱువజ్రాయు ధంబుదొడిగె

౨౫. నతనిప్రాణాలుగ్రోలంగ నగునటంచు.
రఘువుగాఢనురంబు వజ్రంబుమివుల
సైనికులయశ్రుధారులతో నయిలకుఁ
బడియునిమిషంబులోవ్యధ పాటువోయి

౨౬. సంతసించెడుసైనిక సతతసింహ
నాదములతోడలేచెభూ నాథసుతుఁడు.

వజ్రమంతటిదానిని బరిభవించి
వెలయుచుండంగనిర్వక్ర విక్రమమున

౨౭. క్షత్రసుతుఁగనియింద్రుండు సంతసించె,
గుణముశత్రు వులందైనఁ గొలుపుముదము.
"కొండపిండుకొలఁది తుండెతుండెములుగఁ
జెండఁగల్గిన నావాలు చీఱికిఁగొన

౨౮. కిట్లునిలుచునె యెవఁడైననీవుదక్క!
ఎలమివొఁదితిని పుడునీ యలవునకును.
అశ్వమును గాక మరిదేనినైననడుగు"
మనుచు దేవేంద్రుఁడన్న వాక్యంబువినుచు

౨౯. రఘువుబంగరుపిడితో శరంబునగము
దూసిదొననుండియరిఁబోయ దుముకువాఁడు
దానిఁబ్రతిసంహరించి, పథ్యంబువలుకఁ
జొచ్చినట్టిదేవేంద్రునిఁ జూచిపలికె.

౩౦. "వినుఁడి దేవేంద్రగుజ్జము విశవవేని
ధన్యదీక్షారతుండు నా తండ్రియశ్వ
మేధఫలయుక్తుఁ డగునట్లు మెచ్చి పూర్ణ
యాగదీక్షుమై నీశ్వరునంశమాటఁ

౩౧. జేరరాకుండుమాతండ్రి గారికిపుడు
పంపవలెఁజుండిమీరారె యీవార్తలెల్ల."
అనుడుదేవేంద్రుఁడునువల్లె యనుచుఁదరిలెఁ
బ్రతినలిచ్చుచుమాతలి రథముద్రిప్ప.

ర-౨. గుణశరీరినుదక్షిణ కొడుకుగూడ
జయమునకు నెంతొ యుబ్బక హాయముఁగోలు
పోయినందుకై తలరుచుఁ బురికిఁజనియె.
అటదిలీపమహారాజు సమరవరుని

ర-౩. వలనసర్వంబుమున్నగాఁ దెలిసికొడుకు
నెదురుకొనితూర్యములతోడ ముదము హెచ్చి
బాష్పధారలవానిని వజ్రహతిని
గాడఁబడికాయగాసిన చాయఁజల్ల

ర-౪. చల్లగాఁదుడ్చిసుతుఁగూర్చి సంతసించె.
ఇట్లునిష్ఠాగరిమనునరేంద్రవరుఁడు
ఖ్యాతిఁదొంబదితొమ్మిది యాగములను
సలిపినిలిపెనుగాలావ సానవేళ

ర-౫. స్వర్గమెక్కఁగసరళ సోపానపఙ్క్తి.

ఉ॥ సాంద్రవిరక్తిహేతువున సర్వముఁబోసినయా
దిలీపరా। ట్చంద్రుఁడు రాజచిహ్నములు ఛత్ర
ముఖంబులొసంగియాత్మజుఁ। సంద్రములేటి
మధ్యగల త్మాతల మేలఁబ్రతిష్ఠచేసిని। స్తంద్ర
మహాయశంబున సుదక్షిణతో వనభూమి కేగె
బో। కుంద్రెనిజాన్వయక్రమము నూఅకయా
ఱడిపోవఁ జూతురే॥

౭౬. తే॥గీ॥ తొంటికవులయూహా ధోరణులిప్పటి।
వారికెల్లఁదేటపఱుపఁగోరి
దీనిఁదెనుఁగుఁజేయఁదివిరితిఁగ్రైకొండు
వావిలాలవాసు దేవశాస్త్రి॥

చతుర్థసర్గము.

రఘువుతనతండ్రియిచ్చిన రాజ్యమొంది
సూర్యతేజస్సుధరియించి సొబగుమీఱు
మాఁపటిహుతాశనునివలె మహిమగాంచె.
తాదిలీపమహారాజు మోదమొంది

౨. రఘుమహారాజునకొసంగె రాజ్యమనుచు
వినఁగనేశత్రురాజుల మనములందు
మునుపుపొగరాఁజుతాపంబు మొనసిమండె.
వానకొఱకింద్రుఁడెకెఱంబు పూనియూరు

3. చుట్టుద్రిప్పెడియప్పటి చొప్పుగాను
రఘుమహారాజుపట్టాభి రాముఁడౌచుఁ
బట్టణంబుననూరేగఁ బ్రజలుతమకు
టుంబములతోడఁగనిరి నేత్రంబులార.

౪. గడిచిరఘుపతియేనుఁగు నడలుమెరయ
నలమెఁబితృసింహాపీఠంబు నరిగణంబు.
అగపడనిదయ్యెలక్ష్మి యాయవనిజాని
శయగపద్మాతపత్రంబు ఛాయవలనఁ

౫. గానంబడుచుండెరాజ విక్రాంతియదియె.
వందిమాగధులారాజ వర్యుఁదగిన
కాలములనుతియింప దిక్పాలవరుల
యంశమగుటను వాణి ధన్యాత్మయయ్యె.

౬. మనువులోనగురాజులు మునుపుతన్నుఁ
బాలనముచేసినంగాని వారికంటె
రఘువుకాలములోధాత్రి రమణకెక్కె.
శిక్షకష్టుల నేపట్టి శిక్షచేసి

౭. యుర్విజనులను నాతి శీతోష్ణముగను
క్షితిపతియుఁదన్పె మలయమారుతమువలెను.
తీయమామిడిపిందెలు దిగినపిదపఁ
బూవుజొంపములకుమది పోనిమాడ్కిఁ

౮. ననఘురఘువునుజూచి గుణాధికతను
బ్రజదిలీపునినంతగా వలవరైరి.
ధరణిపుఁడువినిధర్మ మధర్మగతియు
నీతివేత్తలచేధర్మ నిపుణతఁగనె.

౯. సర్వధర్మంబులువరుస జరుపఁబడగఁ
బంచభూతగుణంబులు మించెభువిని.
క్రొత్తరాజుప్రభుత్వంబు క్రొత్తగొలిపె.
చంద్రుడాహ్లాదపటిమ తాసార్థుఁడయ్యెఁ

౧౦. దపనుఁడుప్రతాపమునను సార్థకతగాంచె.
రఘువునన్వర్థుఁడయ్యె భూరంజనమున.

రఘువుకన్నుకన్ణాంత విశ్రాంతమయ్యెఁ
గార్యములపట్లదృష్టి సూక్ష్మంబుగాను
౧౧. గనఁబడియెశాస్త్రమర్యాద లనుసరించి
తక్తుమీఁదనురఘువు స్వస్థతగనంగ.
రాజ్యలక్ష్మి రెండవతేఁపఁ బ్రబలపడియెఁ.
గాంతిగొలుపంగఁ దచ్చిహ్నకమలములకు
౧౨. నిచ్చఁగోరినగతిశర ద్వృతువువచ్చె.
తీఱఁగురిసినమబ్బులు తేల్పఁద్రోవ
నినుప్రతాపంబుదిక్కుల నెచ్చియలమె,
నినుప్రతాపంబు దిక్కులనెచ్చియలమె.
౧౩. వానకాలముగడచుడుఁ బైగ్లుపండ
శక్రుఁడెత్తినధనువుప సంహరించెఁ;
దోడనేరఘురాజు శత్రువులమీఁద
జైత్రధనువునుజేపట్టె సహజముగను
౧౪. బ్రజలమేలునకీయింద్రరఘులుపాటు
పడుదురేకాదెయొకరి తర్వాతనొకరు.
పుండరీకాతపత్రంబు పూనెవికచ
కాశచామరములుదాల్చి కానిబుతువు
౧౫. తొడరిరఘురాజుసిరితోడఁ దూఁగదమ్యె.
ప్రజలుచల్లనిదయగల రాజునందుఁ
జలువలూడగూర్చుచంద్రుని వలనసరిగఁ
గూర్చిరనురాగరసమును గోర్కులలర.

౧౬. రాజుసత్కీర్తి సంపదల్ గ్రాలఁజొచ్చె
నంచపదువుల, ఆకఱలయందుఁ, దెల్ల
గలువలందునునిర్మల జలములందు.
చెఱుకుగంబాలనీడల నొఱగియున్న

౧౭. చేలకాఁపరిబాలికల్ చిత్రముపుడు
బాల్యముననుండిగడుమంచి వాఁడటంచు
వినఁగఁబడురాజుగారి సద్గుణసుకీర్తి
వర్ణనలుచేసిపాటలు పాడుచుండ్రు.

౧౮. మహితతేజుఁడగస్త్య సన్మానిరాక
జలములన్నియు నిర్మలములయినవిగ.
మహితవిక్రముఁడానృప మౌళిరాక
కనఁగశత్రులమనములు కలకబాఱె.

౧౯. క్షోణిపాలునివిక్రమ సూచనముగ
నేపుమీఱుచుబలిసిన మూఁపురముల
తోడనేటికఱల్ కొమ్ము తోడఁజిమ్మి
పెల్లగించెడునచ్చటి వృషభచయము.

౨౦. మదపుటేనుఁగులాతేని మహినిదమ్ముఁ
గెంటివలచునేఁడాకుల నంటిపూల
నేవగించుచుగురిసెఁడా మేఁడుగతుల.
నదులుదిబ్బలువాఱంగ నడుచుత్రోవ

౨౧. లందుబురదయిగిరిపోవనాశరత్తు
మొనసియుత్సాహమునకంటె ముందుదానె

యాత్రవెట్టెనునృపుదండ యాత్రకరుగ.
రఘుమహారాజువాజినీ రాజనమును
౨౨. శాంతిహోమముచెల్లింప సంతసించి
జ్వలనుఁడుప్రదక్షిణార్చుల జయముదెల్పె.
రాజధానికిదాఁపు దుర్గముల కెల్ల
రక్షగాఁగొంతసైన్యంబు గ్రాలఁజేసి
౨౩. విప్రపూజాదిశుభవిధుల్ వెలయఁబుచ్చి
యాఱువిధములబలములు నంటినడువఁ
బార్థివుఁడుదిగ్జిగీషనుబైలువెడలె.
పాలతఱఁగలుమందర పర్వతంబు
౨౪. కలఁకపెట్టంగనెగసిన జలకణముల
నచ్యుతునిబూజసేసిన యట్లుప్రోలి
ముసలిముత్తైదువలుమహా మోదలబ్ధి
నపుడులాజాక్షతలుచల్లి రధిపుమీఁద.
౨౫. ఇంద్రతుల్యుండురఘురాజు సాంద్రమహిమ
గాలివలనిజెండాగుడ్డ కదలికలను
శత్రురాజులజడిపించు చందమొంది
మొట్టమొదటనుదూర్పున కట్టెనడిచె.
౨౬. రథపుగాండ్లనుతేఁగిన రజముఁగూడి
యభ్రసంఘంబుగ్రేణించు హస్తియూథ
మాకసముభూమియనుగుర్తు లడుగుపఱ్చె.
మొనఁబ్రతాపంబుతరువాత జనరవములు

౨౭. వెనుకనుబరాగపుద్దాని వెనుకరథము
ఖములుగాసేనతాఁజతు స్సర్గంథమయ్యె.
వానిసామర్థ్యమేమొ భూజానిపోఁగ
జలముపుట్టనిభూముల జెలలుపుట్టెఁ;

౨౮. బడనవలసెడు నదులెల్లనడకుఁజాలె,
నతిప్రకాశములయ్యెఁగా అడవులన్ని.
తూర్పుసంద్రముకైసేన తోడజరగు
రఘుమహారాజుశివశిరో భ్రష్టగంగ

౨౯. తోడనేగుభగీరథు తోడనెనసె.
చెట్లులూఁగించిపువురాల నట్టునిట్టు
పేళ్లగించుచుఁగుంకుడి వ్రేళ్లతోడ
వెళ్లునేనుంగుమార్గంబు విధముగాను

౩౦. వైరిరాజులనోర్చి కప్పములనంది
మూర్ఖరాజులనడఁగాఅ మొత్తినెత్తిఁ
బోవురఘురాజు దాడిపెన్నునవెలింగె.
విజయశీలుఁడురఘుపృథివీవరుండు

౩౧. తూర్పుసీమనుగలప్రోళ్లు దోడరిపట్టి
తుదకుఁగొన్నాళ్లకుందాటితోఁపులలమి
నల్లవడ్డసంద్రవుపట్టె నల్లదరిసె.
క్ష్మాపతితనకునమ్రులు గానివారి

౩౨. ధ్వంసమునుజేయకెపుడు విధ్వండటంచు
సింహదేశాధినాథులు చెందిభయము

ప్రబ్బలినదీరయమునకు వంగినట్లు
ప్రణతులై తమవెల్లఁగా పాండుకొనిరి.

33. నావలసహాయమునమీఁద నడవఁజూచు
వంగదేశాధిపతులను బలిమిఁబట్టి
నాయకుండప్డుజాహ్నవీ తోయమధ్య
ధాటిఁబాఁతించెఁదనజయ స్తంభములను.

34. కానిసర్వంబుగోల్పోయి కంపమొందఁ
గరుణరఘురాజురాజ్యముల్ దిరిగియొసఁగఁ
బెలుకఁబడియాంకుకుదురుతో మఱలనాటఁ
బడియుఁబోలమురికినివంగి ఫలమొసంగు,

35. కరణినతనికిఁగట్టిరి కరముతేండ్లు.
ఏనుఁగులబారుసేతువై సేననడువ
దాఁటికపిశనుత్కలపతుల్ దారిచూప
నీశుఁడటుతర్లెనుగళింఁగ దేశములకు.

36. ఘనతగంభీరవేదియగా గజముమీఁదఁ
గలుకుగాలముమూవటి నెఱప్లినట్లు
తనప్రతాపముమిగులఁ దీక్షణతతోడ
నగపతిచెభూపుఁడుమహేంద్ర నగముమీఁద.

37. గజసహాయునిరఘురాజుఁ గాంచితాఁగ
ళింగరాజ స్త్రిముల్ చేత లీలఁబట్టి
కొండతెక్కలుప్రీల్చెడు దండివాలు
గొన్నయింద్రునిపైబాలు గురియఁజొచ్చు

౩౮. పర్వతంబుగతిందల పడియెబ్రమోల.
అచటఁగాకుత్థ్సుఁడు కళింగునస్త్రీవర్ష
మందుమంగళస్నాతయై యటువెనుకను
విజయలక్ష్మినిజేపట్టి వెలసినాఁడు.

౩౯. యుద్ధభటులప్డు గ్రోలంగనుఅవఁటంచు
గంతదఘ్నంబుగొబ్బరి కల్లుగొనిరి
శత్రురాజులయొక్క యశంబునువలె.
ధర్మజయరతుఁడైనయా ధరణివరుఁడు

౪౦. గెలిచియుఁగళింగరాజును వెలయనిలిపి
యొడిచికొనెసిరిదేశంబు విడిచిపెట్టి.
తూర్పుసీమనుజయభేరి తొడరిమ్రోయ
గెలువిడిచినపోఁక తోఁటలుగలట్టి

౪౧. కడలిపట్టెనెచనెరాజ గస్త్యుఁడున్న
దక్షిణసముద్రమునకయి తలఁచిగెలుపు
సైనికస్నానములగజ దానములను
బరిమళముఁజెందికావేరి పాఱఁజూచి

౪౨. శంకపడఁజొచ్చెనదినేత సత్యమపుడు.
గెలుపునందిచ్చగలనృపుఁ డలపుపొంది
బహుళదూరంబుగడచుట వలనమలయ
పర్వతంబునుపత్యకా భాగమందుఁ

౪౩. గొమ్మలూఁచుహరీత పక్షులకునలరి
సేనతోదిగెమిరియపుఁ జెట్లక్రింద,

గుఱ్ఱపుదడంబు కాలిత్రొక్కుళ్ల నలిగి
పైకి నెగసిన యేలకి పలుకుల పొడి

౪౪. గజకటంబుల మెత్తంగఁ గలిసె వలపు.
గజములు మదించి బెదరుచుఁ గాళ్లఁ గొలుసు
లూడ్చుకొనెఁగాని మెడపల్పు లీడ్చి తమ్ముఁ
గట్టినట్టి గంధపుఁజెట్ల జుట్టుకొన్న

౪౫. త్రాఁచుపాముల చుట్టలఁ ద్రోచి తెగనె?
దక్షిణాయనమగుటచేఁ దగ్గఁగాంతి
వెఱచె సూర్యుండు తమకని విఱ్ఱవీఁగు
పాండ్యరాజులు మచ్చర పడుచుఁ బోరి

౪౬. కెదిరి రఘురాజుతో నోడి చెదరి దిశలఁ
గడలిలో దామ్రపర్ణి తాఁ గలియుచోటఁ
బుట్టుముత్తెపుఁ గోవలు పెట్టి కానుక
యాత్మయశమర్పణము చేసి నట్లొసఁగిరి.

౪౭. నిర్విషహ్యపరాక్రముఁ డుర్విభర్త
చందనావృత తటములై స్తనములవలె
యామ్యదిగ్భగవతికిఁ బొల్పారుచుండు
మలయదుర్దుర నగముల వలచినట్లు

౪౮. సౌఖ్యవారాశి నోలాడి సంద్రమునకు
దూరమున భూనితంబమై తోఁచునట్టి
సహ్యపర్వతమును దాటి చనియె నవల.
పశ్చిమము గెల్వ నుత్సాహ పటిమ వొడమి

౪౯. నడుచు రఘురాజుసైన్యంబు నకుఁబడమట
దిరిగి తోఁచె సముద్రము పరశురాముఁ
డదిమినను వెండి సహ్యంబు నంటినట్లు
రఘుమహారాజవరుచతు రంగబలము

౫౦. ధాటికిని గేరళస్త్రీలు దౌడువాఱ
పొమ్ములూడ్చుచు ఱేఁగిన దుమ్ము వోయి
ముంగురులనంటి కుంకపు బొట్టుఁబెట్టె.
త్రోవలో మురళానదీ తోయములను

౫౧. మిగులఁ జల్లఁదనంబొంది మొగలిపూల
వాసనలు దోఁచి వీచెడు వాయుగతుల
భటులకవచంబు లెఱుఁగకే పరిమళించె.
కదలిశ్రీతాళపోకలు గాలివలనఁ

౫౨. గూర్చుధ్వనికంటె గుఱ్ఱాలకుథవసనము
తెగిరిపడుచును జేసె మఱెక్కువధ్వని.
చెదరుకరులఁ గట్టఁగనీఁత మొదళులకును
జెవుల మదధారజాఱి కాలువలుగట్ట

౫౩. ముసురుకొని యెనుగటముల భసలజాతి
పోఁగ నొల్లక పున్నాగ పుష్పములకు.
పరశురామునకడలుచు ధరణియొసఁగి
నట్టియా పశ్చిమసముద్రుఁ డవనిపతికి

౫౪. నాడెసఁగల రాజులచేతి మీఁదుగాను
గానుకలు వెట్టెఁ గంపంబు గడలుకొనఁగ.

ధవళకాంతులనీను దంతములతోడ
రఘుమహారాజుగజములు రాయవ్రాయఁ

౫౫. చిత్రకూటాద్రితటముల జేతృమహిమ
గెలుపుకంబంబువలెనదె నిలిచెనచట.
తత్త్వవిజ్ఞానమునయోగి తలకుఁజొచ్చి
యింద్రియపుశత్రులంగెల్వ నెంచుమాడ్కిఁ

౫౬. బారశీకులనోడింపఁ బ్రతినవట్టి
నేలత్రోవనెతర్లెను నేలతేఁను
కమలములుపెంపుచెందన కాలమేఘు
మప్పుడేపుట్టిలేయెండఁ గప్పునట్లు

౫౭. తల్లజుఁడుయవనస్త్రీల కల్లువలచు
మోముదమ్ములనసహించి మోహరమున
వారిపెనిమిట్లుదాఁకిన బాఱఁద్రోలె.
తురగబలములపడమటి తురకలెల్లఁ

౫౮. గదలియెదురంగఁదుముల సంగ్రామమయ్యె.
వింటిటంకారములఁదప్ప వీరభటులు
తెలియరైరివైరులధుమ్ము చెలఁగితేఁగ.
ధరణిపాలుండుభల్లాయుధమునసుక

౫౯. మీసములగడ్డములపసి మించుగ్రక్కఁ
చెనసెనాయుద్ధభూమి సాయిబులతలలు
తేనెటీఁగలుమూఁగిన తెఱలవలెను.
చావమిగిలినసాహెబుల్ “ సాబ్సలాము.

౬౦. శరణనం" గనెపాగాలు చక్క-దీసి
కరుణక్షమియించెరఘురాజు ఘనతవారి
సజ్జనులయల్క-వినయాన శాంతిపడదె?
రఘుమహారాజుసైనికుల్ ప్రమదమొంది

౬౧. ద్రాక్షపందిళ్లక్రిందఁ జర్మములమీఁద
ద్రాక్షమధువులుగ్రోలి యుద్ధశ్రమంబు
దీర్చికొనినిదురించిరి తృప్తిమీఱ.
జలములనుబీల్పఁగానంశు వులబలిమిని

౬౨. సూర్యుఁడుత్తరదిశ కేగు చొప్పునన్ నృ
పాలుఁడస్త్రబలంబునఁ బరకుపతుల
బిలుకుమాఱ్వంగ వెడలెఁ గౌబేరదిశకు.
సడలబడలికరఘువు నశ్వంబులపుడు

౬౩. సింధునదితీరమునఁబొర్లి చివుకలేచి
కుంకుమపుఁబూవుమూఁపుల గుబురుకొనఁగ
నించుకంతయొడల్ విదిలించుకొనియె.
దీప్తియేమనిచెప్పనా దిక్క-నందు

౬౪. రఘుమహారాజుకలన భర్తలనుజంపఁ
గందెఁజెంపలుహూణుల కాంతలకును.
పోరికాంభోజరాజులీ శూరుతోడ
సింధురముకొల్చునూడుగు చెల్లవలెను

౬౫. బొందిరోటమికోసల భూమిపతికి
నపరిమితధనరాసులు నశ్వతతులు

నదరుగానంపుకొనిరివి నమ్రములగుచు;
రఘుమహారాజుపడఁడ గర్వంబుదాన.

౬౬. తలఁచిరఘురాజుపార్వతి తండ్రియైన
మలలఱేనిమీఁదఁదురంగ మములతోడ
నెక్కి-గైరికధాతువు లెగసిపయికి
గౌరిజవెంబడిఁగొండల పెరుగుదెల్ప

౬౭. సమబలంబులుసింహముల్ దమదుగుహలఁ
బండుకొనిసైన్యకలకల ధ్వనులువినుచు
వెనుకఁజూచినవేకాని వెఱచిపోవు.
గంగపైనుండివీతెంచు గాలికతన

౬౮. మంచిగాభుజపత్రముల్ మరమరమనె.
వెదురుబొంగులుకీచుగా విసిరియులినె.
రఘుమహారాజునకివన్ని ప్రమదమొసఁగె.
మునుపుకస్తూరిమృగములుం డినవిగానఁ

౬౯. జాలఁగస్తూరివలచుపె న్తాలభటులు
నిదురవోయిరిసురపొన్న నీడలందు.
సరళవృక్షంబులకుఁగట్టఁ బరఁగుద్విరద
పఙ్క్తిలోమెడగొలుసులం బ్రతిఫలించి

౭౦. యతులమహిమజ్యోతిష్మతీ లతలువెలుఁగ
రఘుమహారాజునకచటి రాత్రులందుఁ
జమురువోయనిదీపాల చాలుపయ్యె.
సేనవెల్లినపిమ్మట నేనుఁగుగమి

౨౧. సరపణులయొఱపిడిగంట్లఁ జక్కఁజూచి
దేవదారుతరువులందుఁ ద్రోవఁజనుచు
నెఱఁగిరికిరాతులేనుంగు లెంతయెత్తొ
రాజునకుసప్తగణముల కాజియచట

౨౨. జరిగిబిండివాలశర పాషాణతతుల
తోడభీకరముగవహ్ని తోఁచెఁగడల.
ఉద్ది లేనట్టిభూపుఁడీ యుద్ధమందు
నుత్సవంబునుబోఁగొట్టె నుత్సవులకుఁ

౨౩. గిన్నరులచేతనీజయ కీర్తులపుడు
చెవులకింపుగాగానంబు సేయఁబడియె.
కొండమీఁదిధనంబెల్లఁ గొంచువారు
గానుకిచ్చిరిరఘురాజు కరుణవడసి.

౨౪. పుడమితేనిబలంబెల్ల నోడిసెనద్రి
కొండధనమెల్లఁజేరె రఘుక్షితిపతి
సుకరముగఁదెల్సికొనిరిటు లొకరినొకరు.
ఎదురులేనియశస్సు నయ్యెడలనిల్పి

౨౫. వెనుకరావణుచేముందు వెనుకలాఁపఁ
బడినకైలాసమేగుటే పరువటంచు
గుణమునిరసించిరఘురాజు కొండదిగియె.
దాఁటిలౌహిత్యనదిరఘు ధరణివరుఁడు

౨౬. చొచ్చెసైన్యంబుతోడఁ బ్రాగ్జ్యోతిషంబు.
కరులఁగాలాగరుతరులఁ గట్టివేయ

నీడ్పులకునిలఁజాలక యిలకునొఱిగెఁ;
దలఁకెఁబ్రాగ్జ్యోతిషాధీశ్వ రులమనములు.

౭౭. రఘుమహారాజు సేనా పరాగమునను
దివిభువులనునిర్వ్యాప్తి దుర్దినముగాఁగ
నచటిరాజులుభయపడి రట్టివారు
వెంటనేనమ్రులైరన వింతయేల?

౭౮. సరవితోఁగామరూప దేశములరాజు
నింద్రువిక్రమమునకంటె నెక్కుడుగల
రఘువునకొసంగిభజియించి రాజవరుల
మున్నుతానుగెల్చిన గజములగములనె

౭౯. రఘుమహారాజుదివ్య చరణపునీడ
స్వర్ణపీఠాధిదేవిఁగాఁ బరిగణించి
రత్నపుష్పోపహార మర్చనముచేసె.
ఇట్లురఘురాజుదిక్కుల నెల్లగెల్చి

౮౦. రథపరాగంబునంబర రాజవరుల
తలలగొడుగులులేకుండఁ దానెకప్పి
ధారుణిఁగొనియేకాతప వారణముగఁ
దిరిగెవెనుకకుముదమునఁ బురమువైపు.

౮౧. నగరమునుజేరిపైనఁ గొన్నాళ్లుగడువ
సర్వభూభారమునుమోచు శక్తిఁదెలుపు
విశ్వజిన్నామయాగంబు వెలయఁజేసి
రఘుమహారాజుశ్రుతుల శాస్త్రములత్రోవఁ

౮౨. గలధనంబెల్లదక్షిణ 'గానొసంగె.
సజ్జనులుగడియింతురు జలదమువలెఁ
జెడనిసత్పాత్రదానంబు చేయుకొఱకె.
సార్వభౌమపదుండు యజ్ఞంబుముగియ

౮౩. నోటువొందిననృపుల బహూకరించి
మంత్రితోఁగూడివారల మతులుతేర్చి
చిరవియోగినులయినత త్స్త్రీలఁదలఁచి
వారివారిపురంబుల వైపులకును

౮౪. జనఁగఁగాకుత్థ్సుఁడతిదయ ననుమతించె.

చ॥ కలశముఛత్రముంధ్వజము గాఁగనుబట్టు
నృపార్హ్ణరేఖికల్ । గలిగిప్రసాదలభ్యము
గుత్మ్యావరుపద్వనజద్వయంబుపైఁ। దల
లిడిమ్రొకిరానృపులు తచ్ఛిఖలందలి
పూలతేనెలం। గలిసినకాలిమ్రేళ్లుకడు గా
రములమ్యైను రాజమౌళికిన్॥

తే॥ గీ॥ తొంటికవులయూహ ధోరణులిప్పటి
వారికెల్లఁదేటపఱుపఁగోరి
దీనిఁదెనుఁగుఁజేయఁ దివిరితిగైకొండు
వావిలాలవాసుదేవశాస్త్రి॥

చతుర్థ సర్గము.

పంచమసర్గము.

విశ్వజిత్తనుయజ్ఞంబు వెలయఁజేసి
మిగులులేకుండసర్వస్వ మొగినొసంగి
రాజిలుచునున్నరఘుమహా రాజునపుడు
చాలవరతంతుఋషితోడ శ్రద్ధతోడఁ

౨. జదివిపదునాల్గువిద్యలు తుదకుఁగౌత్సుఁ
డింపుగగురుదక్షిణను యాచింపవచ్చె.
దానమొసఁగుటస్వర్ణపా త్రములఁగూడఁ
బాపహాచరిత్రుఁడామహీ పాలవరుఁడు

౩. మట్టిముంతలోనర్ఘ్యంబు పెట్టితెచ్చి
శ్రుతివిధానముచొప్పున నతిథిగుణము
లెనయుకౌత్సమునీంద్రుని నెదురుకొనియె.
శాస్త్రిమర్యాదదెలిసి సత్క్ష్మావరుండు

౪. మానధనవచ్ఛిఖామణి మానిచంద్రు
నుచితపీఠంమీఁదఁగూ ర్చుండవేఁడి
వేవిధంబులనర్చించి విధిసరణిని
గోరిబద్ధాంజలియగుచుఁ జేరిపలికె.

౫. "జనులుసూర్యునివలనఁజేత ననుబడయు
విధముగానెగురునివల్ల విద్యనీకు
దొరకెనాతండుక్షేమమే దొడ్డమాంత్రి
కాగ్రణీకౌత్సవర్యకు శాగ్రబుద్ధి!

౬. వారుత్రికరణశుద్ధిగా గారవించు
జపతపస్సులకింద్రుండు సాహసమున
విఘ్నములొనర్పఁగాఁగడు వెఱచుఁగాదె!
పొందులమరిచియెన్నెన్నొ పాట్లువడుచుఁ

౭. గనినబిడ్డలవలెఁబెంచు కొనుటమీకు
శ్రమముపోఁగొట్టఁగల్గునా శ్రమమహీరు
హములులెస్సలెతప్పి వాత్యాదులకును?
తమకునభిషేకములఁబిత్తు తర్పణములఁ

౮. బనికివచ్చుచుఁజాలంగఁ బరిగెగింజ
లేరికూర్చినదానిలో నృపునియార్య
పాలిరాసులయిసుక దిబ్బలుగలట్టి
తీర్థజలములుసర్వదా తేటియున్నె?

౯. ప్రేమనదలింపకుండంగ ఋషులుతమ్ము
యాగసాధనదర్భల నైననమలి
పాములకునందరాకుండ వారితొడల
పయినిబొడ్డుచేరులఁబెట్టి పండుకొనెడు

౧౦. పదిదినంబులజింకలు పదిలమొక్కొ?
వేళకేతెంచునతిథుల విందుగొల్పి

మీరుభుజియింపఁబోడమునీ వారముఖ్య
ధాన్యములనూళ్లపశువులు దాఁటివచ్చి
౧౧. మేయకుండునుగాదెయ మేయధిషణ?
దయఁగలపివిద్యలనువర తంతుఋషులు
మీకుననుమతియిచ్చిరా మేకొనంగ
నాశ్రమశ్రేష్ఠమగు గృహస్థాశ్రమంబు?
౧౨. ఇదెకదా మీకుఁదగుకాల మదిగ్రహింప!
పూజ్యులగుమీరు రాఁగానె బులుపులేదు
మీరెవచ్చితిరో మరి మీగురువులు
పంపవచ్చితిరో కాని వచ్చుకార్య
౧౩. మేదో సెలవిండియదిసేయ కితరమొల్ల."
పాద్యమిడినట్టిమృణ్మయ పాత్రవలనఁ
జేతదమ్మిడిలేకుండఁ జెల్లుపెట్టి
రిక్తహస్తుఁడైయున్నట్టి నృపునిజూడ
౧౪. లామునీశ్వరుఁడెఱిఁగి నిరాశపడియు.
నతనియౌదార్యవాక్యము లట్టెవించు
బెట్టుపసజూడఁగోరితా నిట్టులనియె.
“ కలవిధంబులఁగుశలంబు గలదుమాకు.
౧౫. రాజవీవుండఁగాఁ గీడురా వెఱవదె
సూర్యుఁడుండంగఁజీకటి జొచ్చునెట్లు?
ఓ మహాభాగపూజ్యుల కొదిఁగిభక్తి
గూర్చుటలుపుట్టెమున్నెమీ కులమునందు;

౧౬. నందుముందటివారికీ వందవిందుఁ;
గానికాలంబుమించిన పైననేను
వచ్చియాచించుటకుఁజింత పడకయెట్లు?
కలధనంబెల్లసత్పురుషులకొసంగి

౧౭. దేహమాత్రాననిలుచునీ దివ్యమహిమ
ఋషులువెన్నులురాల్పుకో నెసఁగునెవరి
దంట్లలాఁగుననొప్పెడుఁ దథ్యముగను.
సార్వభౌముఁడవైయిచ్చి సర్వధనము

౧౮. నిర్ధనత్వముపొందుట నీకుమేలె?
సురలుక్రోలంగఁదగ్గుచం దురుడుతాన
వెండిశుక్లపక్షంబున వృద్ధికాఁడె?
కోర్కెగురుదక్షిణకుమించి కోరఁబోను;

౧౯. దాతమరియొకరింజూడఁ దగునునాకు;
స్వస్తినీకగుఁగావుతఁ; జాతకమ్ము
శారదాబ్దజలంబును గోరఁజనునె?”
అనుచులేచిపోవంగాను యత్నపడెడు

౨౦. నతనివరతంతుశిష్యుని నడ్డగించి
రఘుమహారాజు “విద్వాంసబ్రహ్మచారి
యేదిగురునకుదక్షిణ యిత్తువ”నఁగ
యాగముయథావిధిని జేసి యాశ్రమాది

౨౧. రక్షకుండయ్యునింత గర్వమునులేని
క్షితివరునితోడఁగౌత్సుండు చెప్పఁదొడఁగె

“విద్యలన్నిముగించిన వెనుక నేను
గురువుతో గురుదక్షిణఁ గొమ్మనంగ
౨౨. జాలశుశ్రూష చేసితి చాలుననియెఁ,
గాని బలవంతపెట్టఁగా నేను గోప
మినుమడింపదరిద్రుఁడ ననియెఱింగి
చదువుచెప్పినవిద్యల సంఖ్యదలఁచి
౨౩. కొంచురమ్మనెఁబదునాల్గు కోట్లధనము.
నన్నుఁబూజించుకుమ్మర గిన్నె మొదటఁ
జెప్పెఁబ్రభుశబ్దమాత్ర విశిష్టుఁడవని;
నాకువలసినరొక్కమా నాల్గుకోట్లు;
౨౪. కనుకయాచింపనిన్నునా మనసురాదు.”
అనుచుఁగౌత్సుండువలుకఁగా నమృతసూతి
కాంతిగ్రేణించుముఖకాంతి గల్గిపాప
మన్నమాటయెఱుంగని యవనిపాలుఁ
౨౫. డామునీశ్వరుతోనిట్టు లనియెమఱల.
“శాస్త్రపారంగతుండైన సంయమీంద్రుఁ
డర్థిగురుదక్షిణకురఘు పార్థివునిని
గోరిపొందకయింకొరుఁ జేరెననెడు
౨౬. నిందపాల్పడుపకువయ్య నిందుదయను.
ఓయిపూజార్హ మాయింట నోర్పుమీఱ
నగ్నిహోత్రాలగదిఁజతు ర్థాగ్నివలెను
బ్రేమఁగడిపితిరా నాళ్లు రెండుమూఁడు,

౨౭. మీఁదెమలమినిల్పయత్నంబు చేయువాఁడ."
అనుడుఁగౌత్సుండుప్రియమొందియవనివరుని
ప్రతినవ్యర్థంబుకాకుండ వరమొసంగి
సన్మతించెనునిల్వఁగా. క్ష్మావరుఁడును

౨౮. బుడమిధనమెల్లముందెకో ల్పడినదంచుఁ
దలఁచెధనముఁగుబేరుని వలనఁబడయ.
హరివసిష్ఠుమంత్రోదక ప్రోక్షణమున
భూవరుని తేరుకొండ సముద్రభాగ

౨౯. మాకసంబనకయ పోవునడ్డులేక
గాడ్పులనుకూలమైన మేఘుంబుకరణి.
రఘుమహారాజు సామంతరాజునువలెఁ
దాఁగుబేరునిగెల్వఁగాఁ దమకపడుచు

౩౦. వీరగుణమొప్పగోధూళి వేళయందు
నస్త్రములతోడరథమెక్కి యటఁబరుండి
వేఁకువను లేచిపురివీడి వెళ్లునపుడు
ధనగృహంబునఁగాపున్న జనులువచ్చి

౩౧. "మనసువర్ణగృహంబున మనుజనాథ
కనకవర్షంబుగురిసెను గనుమువచ్చి"
యనుచునాశ్చర్యమగ్నులై మనవిచేయఁ;
గదలిచనిమూలకొట్టులోఁ గాంచెరాజు

౩౨. ప్రతినతెలిసికుబేరుఁడే పంపినట్టి
వజ్రధారనుదెగఁగొట్టఁ బడ్డమేరు

శిఖరమును బోనికనక రాశినిముదమున.
కౌత్సుఁడడిగినవిత్తము కంటె వేయి
౩౩. మడుఁగు లెక్కువమైనను మనుజనాథుఁ
డంతబంగారుకుప్పయు నతనికిచ్చె.
అపుడయోధ్యాపురస్థులు నృపమునులమ
హానుభావతలకు ముదమందినారు.
౩౪. గురువుకోరినకంటెను గోరనట్టి
యాచకునికోర్కెకధికమీఁ జూచునట్టి
వారలనుజూచి సంతోషపడుటయరుదె.
ప్రీతచేతస్కుఁడై కౌత్స ఋషిధనంబు
౩౫. నూల్లకొలఁదిగ గోడిగల్ నూఱులొట్టి
పిట్టలధికశ్రమన్ మోచు నట్టుచేసి
వంగియొదిఁగెడుఁ రఘురాజ వరునిమేను
చేతనిమురుచునిట్టులు చెప్పఁజొచ్చె.
౩౬. "నాల్గువిధములద్రవ్యంబు నడుపఁగల్గు
రాజులకుధాత్రిధనమీఁగి సాజమగును.
వింతగానాకసముహేమ వృష్టిగురిసె
నీదుమాహాత్మ్యమెన్నంగ నేనుజాల.
౩౭. అన్నియైశ్వర్యములుగల వెన్ననీకుఁ
గానఁబుత్రవరంబున కంటెనన్య
వరమొసంగుటపునరుక్తి భావమొందు.
నిన్నుఁగనితొల్లిమీతండ్రి గన్నముదముఁ

౩౮. బొందుమీఁదనీవుసుగుణవ త్పుత్రుఁబడసి.
నిర్విలిప్తతనిట్టు లాశీర్వదించి
కౌత్సుఁడేగెనువరతంతు కడకువడిగ.
సూర్యునుదయంబువలన వస్తువులుతేజ

౩౯. మందినట్టులురఘురాజు నతనిదీవ
నలప్రభావంబునంబొందె నందనునిని.
రాజుపట్టపుదేవేరి ప్రసవమైకు
మారుఁగాంచెనుమారకు మారసముని

౪౦. బ్రాహ్మవేళను, రఘుమహా రాజుఁదలఁచి
యజముహూర్తంబునంబుట్టె నాఁడుగనుకఁ
పేరుబెట్టెనజుండని వ్రేలవ్రాసి.
తండ్రిపోలికకొడుకున్నతత్వమందు

౪౧. శౌర్యసౌందర్యములనెందు సాటిలేదు.
దీపమునవెలిఁగించిన దీపమెపుడు
దీప్తిలోఁదగ్గునెమొదటి దీపకళకు?
గురులచేనందిశ్రుతిశాస్త్ర పరిచయంబు

౪౨. యౌవనావిర్భవంబున నలరుమీఱు
నజునిఁజేపట్టఁగోరి రాజ్యరమతండ్రి
యనుమతికిఁగాచియుండెఁ గన్యకవిధమున
ననఁగయువరాజపదమున కర్హుఁడయ్యె.

౪౩. అంతలోనెవిదర్భభూ కాంతుఁడనఁగ
నెసఁగుభోజుఁడుతనచెల్లె లిందుమతికిఁ

బరిణయము చేయఁగా స్వయం వరము సాటి
యజుని నెటులైన నరప్పింప నాత్మఁగోరి

౪౪. నమ్మకపు మాత రఘురాజు నకును బంపె.
రాఁగ రఘురాజు మాత గౌరవము చేసి
కోరుకొనఁదగు వీయము గూడెననుచుఁ
బెండ్లి కేదిగిన కొడుకును బ్రేముడించి

౪౫. దండుతోఁ బుత్త్రుఁ బంపె వైదర్భపురికి.
త్రోవ నజరాజు భోగము స్తోకమయ్యె.
భోజనిర్మిత పటగృహా రాజి దిగుచుఁ
బట్టణంబుల దారి కేడు వస్తువులను

౪౬. గొంచు నుపవనంబుల విహరించుచుండెఁ
గొఱంత లేకుండ వస్తువుల్ కూర్పఁబడుట.
చాలదూరంబు గడిచి యజప్రవరుఁడు
ధూళిగ్రమ్మిన కెంకెఱముల్ తొట్రువడఁగ

౪౭. బడలికలు దీర్చుకోఁ జల్ల వాయువందు
డిగియె సేనతో నర్మదా తీరమందుఁ
జీమమాఱని కానుగు చెట్లక్రింద.
గండుతుమ్మెదలప్పుడు పిండుగట్టి

౪౮. యేటినీటిపై మ్రోయంగ నేనుఁగొకటి
మునిఁగెఁ గాఁబోలు ననుకొంచు మూఁగిచూడ
నంతలో వన్యగజమొండు హ్రదము వెడలెఁ
దడిసి చెంపల మదజల ముడిగి మెఱయ.

౪౯. తెలియవచ్చెగజమునీట దిగకమునుపు
ఋక్షవద్గిరిశిఖరితో రేసిరాసి
దంతములువప్రఖేలనో ద్యత్ప్రవృత్తిఁ
దిరిగినట్టులువానిపైఁ దేఁటపలుప

౫౦. నల్లనిడుపాటిగీఱలు నక్కగంట్లు.
ఇంకవైరికచిహ్నంబు లేటగలిసె
ముడుచుచునుజాచుచును దొండమునవలీల
నాయడవియేనుఁగటుహెచ్చి యలలువ్రచ్చి

౫౧. గట్టుమీఁదికిన్నృపుకరుల్ గట్టఁబడ్డ
ప్రాఁకులనుబడఁగొట్టెడు మాడ్కివచ్చె.
ఆన్నదేభంబుముంగాళ్ల కడ్డపడ్డ
నాఁచుతీఁగలతోనొడ్డు నకునుదుముక

౫౨. నుండఁగానెకలుబ్లెచ్చె నున్నతముగ.
కడచినడగొండవలెవచ్చు గజమునకును
మదజలంబోడకుండెను నదినిబోరిలి
నంతసేపునుగానియా యవనిపాలు

౫౩. కరులఁజూడంగనోడికల్ గట్టసాఁగె.
వలచునేడాకులఱఁటుల పాలవలెను
మదముగార్చెడుకరిఁజూచి బెదరుపొంది
దొరకరులుమావటీంద్రను సరకుఁగొనవు.

౫౪. ఒక్కనాగంబెత్రుటిలోన నుక్కమిగిలి
డండునెంతయుఁదాఁగల గుండుపెట్టె.

బందములు త్రెంచిగుఱ్ఱముల్ పఱచెఁగడల,
నిరుసులూడంగఁ దేరులు నిలకుఁగూలె
౫౫. భటులుతమ స్త్రీలఁగాపుకై పరుగులిడిరి.
కలన నెదిరినఁగాకయే గజముఁగాని
నృపులకును జంపఁదగదను నీతిదెలిసి
యజనృపసుతుండు తనమీఁది కట్టైవచ్చు
౫౬. దానికుంభస్థలంబునఁ దాఁకునట్లు
సగము విలువంచి బాణము చక్క నేసె.
తగిలెనో లేదో యేనుఁగు దనము వోయి
యదినిలంబడెఁగాంతిపూ రాంచితమగు
౫౭. దివ్యదేహంబు ధరియించి ధృతిగతించి
దండనాయకు లెల్లవితాకుఁ జెంద.
అల్పమే వానిమహిమంబు కల్పవృక్ష
పుష్పములు వచ్చియజరాజు ముంచివిడిచె.
౫౮. అంత నాదివ్యపురుషుఁడు దంతకాంతి
పేరురంబున ముత్యాల పేరు వేనుప
వచనచతురిమ వెలయంగఁ బలికెనిట్లు.
"గర్వపడి తొల్లి నేమతంగ ఋషియొక్క
౫౯. శాపమునఁగంటి మాతంగ జన్మమిట్లు.
నమ్ము ప్రియదర్శనుఁడను గంధర్వరాజు
తనయుఁడను బ్రియంవదుఁడని తనదు పేరు.
నేను వినయమ్ము మైమ్రొక్కఁగా నెమాని